**విలేఖరులు కావలెను**

ప్రత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 | సంచిక : 191 | మంగళవారం, ఫిబ్రవరి 11, 2025 | ఎడిటర్:వేణుగోపాల్‌రెడ్డి | పేజీలు : 8 | వెల: రూ.2




## ఫ్రాన్స్ చేరుకున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

12వ తేదీ వరకు ఫ్రాన్స్‌లో మోదీ పర్యటన

14వ తేదీ వరకు అమెరికాలో మోదీ పర్యటన

## పోటెత్తిన భక్తులు..

ప్రయాగ్‌రాజ్ సంగమం స్టేషన్ మూసివేత




## ఏపీ కులం సర్టిఫికెట్ తెలంగాణలో చెల్లదు

పీజీ మెడికల్ అడ్మిషన్లలో హైకోర్టు తీర్పు

ఏపీ సర్టిఫికెట్‌ను పరిగణనలోకి తీసుకుంటే.. తెలంగాణ ఏర్పాటు లక్ష్యం నీరుగారుతుంది

అడ్వకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి వాదన





# ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక

## రేవంత్ రెడ్డి ప్రభుత్వం కీలక నిర్ణయం


గనులు, ఖనిజాభివృద్ధిపై ముఖ్యమంత్రి సమీక్ష

వినియోగదారులకు తక్కువ ధరకే ఇసుక లభించేలా చర్యలు తీసుకోవాలని సూచన

ఇసుకను అక్రమంగా తరలిస్తే ఉపేక్షించవద్దన్న ముఖ్యమంత్రి

రాష్ట్రంలో నిర్మించనున్న ఇందిరమ్మ ఇళ్లకు ఉచితంగా ఇసుకను సరఫరా చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారు. ఈ మేరకు ఆయన అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అదే సమయంలో వినియోగదారులకు తక్కువ ధరకే ఇసుక లభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈరోజు ఆయన గనులు ఖనిజాభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇసుక రవాణా, తవ్వకాలపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అధికారులకు పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. బ్లాక్ మార్కెట్‌ను అరికట్టి పేదలకు ఇసుకను అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఇసుక మాఫియాపై ఉక్కుపాదం మోపాలన్నారు. ఇసుక రీచ్‌ల వద్ద తనిఖీలు చేపట్టాలని, అక్రమ రవాణా చేస్తే

(మిగతా 2వ పేజీలో)



# బ్యాంకర్లతో ఏపీ సీఎం చంద్రబాబు సమావేశం... కీలక అంశాలపై చర్చ

అమరావతిలో ఎస్ఎల్బీసీ సమావేశం

హాజరైన బ్యాంకర్లు, పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు

బ్యాంకులు విజన్-2047కి అండగా నిలవాలన్న చంద్రబాబు

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు ఎస్ఎల్బీసీ సమావేశం నిర్వహించారు. బ్యాంకర్లతో జరిగిన ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. వికసిత్ ఆంధ్రప్రదేశ్, స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్-2047, పీ4 పాలసీ, ఎంఎస్ఎంఈలకు ఆర్థిక భరోసా, ప్రాథమిక రంగానికి రుణాలు, డ్వాక్రా రుణాలు, ముద్ర రుణాలు, పీఎం స్వనిధి, స్టాండప్ ఇండియా, టిడ్కో ఇళ్లు, రూరల్ ప్రాంతాల్లోబ్యాంకింగ్ నెట్ వర్క్ విస్తరణ తదితర అంశాలపై బ్యాంకర్లతో చర్చించారు. ఈ సమావేశంలో పలువురు రాష్ట్ర మంత్రులు, ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. ఈ సమావేశంలో చంద్రబాబు మాట్లాడుతూ... గత ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాలపై దర్యాప్తు సంస్థలకు సహకరించాలని బ్యాంకర్లను కోరారు. రాష్ట్రంలో రైతుల సంక్షేమం కోసం పనిచేసేందుకు ప్రభుత్వంతో బ్యాంకులు చేయి కలపాలని సూచించారు. అగ్రికల్చర్ స్థానంలో హార్టికల్చర్ ప్రముఖ పాత్ర పోషించనుందని... హార్టీకల్చర్, ప్రకృతి వ్యవసాయ రంగాలకు బ్యాంకులు చేయూతనివ్వాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా, బ్యాంకులు విజన్-2047కి అండగా నిలవాలని కోరారు.



## కొడంగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి రాజీనామా చేయాలి : కేటీఆర్

కొడంగల్ ఎమ్మెల్యే పదవికి సీఎం రేవంత్‌రెడ్డి రాజీనామా చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ల కల్వకుంట్ల తారక రామారావు డిమాండ్ చేశారు. నారాయణపేట జిల్లా కోస్గిలో నిర్వహించిన బీఆర్ఎస్ రైతు నిరసన దీక్షలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లగచర్ల, రోటిబండతండా, హకీమ్‌పేట్, పోలేపల్లి, పులిచెర్లకుంటతండా రైతులను కేటీఆర్ కలిశారు. అంతకు ముందు కొడంగల్ నియోజకవర్గం బొంరాస్‌పేట మండలం తున్కిమెట్ల వద్ద బీఆర్ఎస్ శ్రేణులు కేటీఆర్‌కు ఘన స్వాగతం పలికాయి. రైతు దీక్షలో కేటీఆర్ మాట్లాడుతూ.. రేవంత్‌రెడ్డి సర్కారు తెలంగాణలోని 25శాతం రైతులకు రుణమాఫీ

(మిగతా 2వ పేజీలో)

# చూస్తూ ఊరుకోం!

## సుప్రీంకోర్టు ఘాటు వ్యాఖ్యలు

మనం ప్రజాస్వామ్యంలో ఉన్నాం.. రాజకీయ పార్టీల హక్కులకు ఇబ్బంది కలుగుతుంటే ఒప్పుకోం

నిర్ణయం తీసుకోవడానికి ఏదైనా గడువు ఉండాలి కదా!

బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసులో సుప్రీంకోర్టు ఘాటు వ్యాఖ్యలు

రీజనబుల్ టైం అంటే ఏమిటి?.. మీరు అడిగే సమయానికి గడువు అనేది ఎంత?

మీరు చెప్పకపోతే మీ సమయానికి గడువు మేమే పెడతాం.. స్పష్టం చేసిన జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ వినోద్‌చంద్రన్‌ల ధర్మాసనం

స్పందించేందుకు కొంత సమయం కావాలన్న స్పీకర్ కార్యదర్శి తరపు న్యాయవాది రోహత్గీ

విచారణ ఈనెల 18కి వాయిదా



న్యూఢిల్లీ: "ఎమ్మెల్యేల ఫిరాయింపుల వ్యవహారంలో చర్యలు తీసుకోవడానికి మీకెంత సమయం కావాలో చెప్పండి. ఇంకా తగినంత సమయం కావాలని అడుగుతున్నారు. తగినంత సమయం అంటే ఎంత? ఆ సమయానికి ఏదైనా గడువు అనేది ఉండాలి కదా? ఇలా సమయాన్ని పెంచుకుంటూ వెళితే ఎలా? రాజకీయ పార్టీల హక్కులకు ఇబ్బంది కలుగుతుంటే.. మేం చూస్తూ ఊరుకోబోం" అని సుప్రీంకోర్టు పేర్కొంది. కావాల్సిన సమయం ఎంత అనేది చెప్పకపోతే.. తామే గడువు పెడతామని రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ తరఫు న్యాయవాదికి స్పష్టం చేసింది.

**రెండు పిటిషన్లపై విచారణ..**

బీఆర్ఎస్ కారు గుర్తుపై గెలిచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రా వ్, దానం నాగేందర్‌లపై ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, కేపీ వివేకానంద స్పెషల్ లీవ్ పిటిషన్ (ఎస్ఎల్పీ), మరో ఏడుగురు ఎమ్మెల్యేలు పోచారం శ్రీని వాస్‌రెడ్డి, ఎం.సంజయ్‌కుమార్, కాలె యాదయ్య,

(మిగతా 2వ పేజీలో)



## చిలుకూరు ఆలయ అర్చకుడు రంగరాజన్‌పై దాడి దురదృష్టకరం

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

రంగరాజన్‌కు అండగా ఉండాలని జనసేన శ్రేణకుల నిర్దేశం

చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు సీఎస్ రంగరాజన్ పై కొందరు వ్యక్తులు దాడి చేసిన ఘటనపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్రస్థాయిలో స్పందించారు. రంగరాజన్ పై ఒక మూక దాడి చేసిందనితెలిసితీవ్ర ఆవేదనకు గురయ్యానని వెల్లడించారు. రంగరాజన్ పై దాడి దురదృష్టకరమని అభిప్రాయపడ్డారు. ఇది ఒక

(మిగతా 2వ పేజీలో)

# కొడంగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి రాజీనామా చేయాలి : కేటీఆర్



ఇంకా జరుగలేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ.73వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. రైతుల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో కృషి చేసిందన్నారు.

**ఉప ఎన్నిక వస్తే నరేందర్‌రెడ్డి విజయం ఖాయం**

ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కొక్కరికి రూ.17,500 బాకీ ఉందన్నారు. ఈ మొత్తం త్వరలోనే చెల్లించేలా చూస్తామని కేటీఆర్ పేర్కొన్నారు. కొడంగల్‌లో ఉప ఎన్నిక వస్తే బీఆర్ఎస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డి గెలుపు ఖాయమన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా విజయం తథ్యమని దీమా వ్యక్తం చేశారు. కొడంగల్‌లో ఉప ఎన్నిక వస్తే రేవంత్‌ను ఓడిద్దామని ప్రజలు చూస్తున్నారన్నారు. రేవంత్‌రెడ్డి కొడంగల్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాల్సిందేనన్నారు. ఉప ఎన్నికలు వస్తే తాము ప్రచారం చేయబోమన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి పట్నం నరేందర్ రెడ్డికి 50వేల ఓట్ల మెజారిటీ తక్కువగా వచ్చినా, తాను రాజకీయ సన్యాసం చేసేందుకు సిద్ధంగా ఉన్నానన్నారు. తాను రైతు నిరసన దీక్షకు వస్తున్నట్లుగా లేదని.. కొడంగల్‌లో ఉప ఎన్నిక వచ్చి రేవంత్ రెడ్డి ఓడిపోయి పట్నం నరేందర్ రెడ్డి గెలిచాక చేసే విజయోత్సవ ర్యాలీకి వచ్చినా అన్నట్లుగా ఉందన్నారు. రేవంత్‌కు దమ్ముంటే రాజీనామా చేసి ఉప ఎన్నికకు రావాలని సవాల్ విసిరారు.

**రాజీనామా చేస్తా..**

రేవంత్‌రెడ్డి సర్కారు వందశాతం రుణమాఫీ ఏ గ్రామంలోనైనా జరిగిందని రుజువు చేస్తే తన పదవికి రాజీనామా చేస్తానన్నారు. అనుముల అన్నదమ్ముల కోసం, అదానీ కోసం, అల్లుడి కోసమే కొడంగల్ నియోజకవర్గంలో సంవత్సరం నుంచి కురుక్షేత్ర యుద్ధాన్ని తలపించేలా రేవంత్ అరాచకాలు చేస్తున్నాడని మండిపడ్డారు. తన మనుషుల కోసం కోట్ల విలువైన భూములను దోచిపెట్టేందుకే లగచర్ల రైతులపై అక్రమ కేసులు బనాయించారన్నారు. అల్లుడికి కట్నం కింద ఇవ్వడానికే లగచర్ల భూములకు రేవంత్ సూటి పెట్టిండడని విమర్శించారు.

**దుర్యోధనుడిలా రేవంత్ అరాచకాలు..**

కౌరవరాజు దుర్యోధనుడిలా సంవత్సర కాలంగా అరాచకాలు చేస్తున్న రేవంత్ రెడ్డికి ఎదురొడ్డి కొడంగల్ ఆడబిడ్డలు అన్నదమ్ములు పోరాడుతున్నారన్నారు. సంవత్సర కాలంగా లగచర్ల, కొడంగల్‌లో కురుక్షేత్ర యుద్ధం నడుస్తుందని.. 14 నెలల పదవీకాలంలో రైతులు, మహిళలు, వృద్ధులు, యువత కోసం రేవంత్‌రెడ్డి ఏ ఒక్క పని కూడా చేయలేదని మండిపడ్డారు. లగచర్ల భూములు తొండలు గుడ్లు పెట్టనవి అని రేవంత్ అబద్ధాలు చెప్పిండని.. ఎక్కడ చూసిన పచ్చని పంటపొలాలు ఉన్నాయని తెలిపారు. లంబాడి ఆడబిడ్డలు గడప దాటి బయటకు రారని.. అలాంటి వాళ్లు ఢిల్లీకి వెళ్లి న్యాయం కోసం అడిగేంత దుర్మార్గంగా రేవంత్ వ్యవహరించాడని కేటీఆర్ ధ్వజమెత్తారు. ఎకరానికి రూ.70 లక్షలు విలువ చేసే భూములను రూ.10 లక్షలకే గుంజుకోవాలని చూశారని.. ఎదురు తిరిగిన రైతులపై అక్రమంగా కేసులు బనాయించారని మండిపడ్డారు.

**శివంగిలా ఢిల్లీలో జ్యోతి లడాయి..**

కొడంగల్ రైతుల కోసం పట్నం నరేందర్ రెడ్డి జైలుకు వెళ్లిండని.. అర్ధరాత్రి పోలీసులను ఊరు మీదికి పంపి లంబాడి ఆడబిడ్డలను రేవంత్ రెడ్డి అవమానించాడన్నారు. లగచర్ల జ్యోతి శివంగిలాగా ఢిల్లీలో లడాయి చేసిందని.. బంజారా ఆడబిడ్డల పోరాటంతోనే లగచర్ల రైతులకు న్యాయం జరిగిందన్నారు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టాలని తెలంగాణ సమాజం ఎదురు చూస్తుందన్నారు. అడ్డి మారి గుడ్డి దెబ్బలాగా రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యిండని.. రేవంత్‌ది రేషం లేని బతుకని.. లంకెబిందెలు ఉన్నాయి అనుకొని అడ్డమైన హామీలు ఇచ్చానని చెప్పుకుంటున్నాడని విమర్శలు చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన ఏ హామీని అమలు చేయలేదని మండిపడ్డారు. ఎకరానికి రూ.15 వేల సాయం చేస్తామని హామీ ఇచ్చి రూ.12 వేలు ఇస్తామంటున్నందుకు రేవంత్‌రెడ్డిపై చీటింగ్ కేసు పెట్టాలన్నారు.

**రూ.5లక్షల పరిహారం ఇస్తాం..**

రుణమాఫీపై తాను గతంలోనే చాలెంజ్ చేశానని.. ఇప్పుడు కొడంగల్ గడ్డపై నుంచి సవాల్ చేస్తున్నానన్నారు. కల్వకుర్తి పక్కనే వెల్దండలో ఉన్న రేవంత్ సొంత భూముల్లో ఫార్మా కంపెనీలు పెట్టాలని డిమాండ్ చేశారు. అలా చేస్తే ప్రభుత్వం ఇచ్చే నష్టపరిహారానికి తోడు బీఆర్ఎస్ ఒక్కో ఎకరానికి రూ.5లక్షల చొప్పున పరిహారం కలిపి ఇస్తుందన్నారు. తెలంగాణ నీ తాత జాగీర్ కాదని.. కేసీఆర్ ఉన్నంత కాలం ప్రజలకు అన్యాయం చేయాలని చూస్తే వాళ్ల పక్షాన కొట్లాడుతామన్నారు. దామరగిద్ద తండా రైతుల కోసం కూడా పోరాడుతామని.. రూ.4,350 కోట్లతో కొడంగల్‌కు నీళ్లు తెస్తానని చెప్పుకుంటున్నాడని.. ఆ ప్రాజెక్టు కాంట్రాక్టర్లు.. కావాల్సిన మనుషులకు కమిషన్ ఇవ్వడానికి తప్ప కొడంగల్ ప్రజల కోసం ఏమాత్రం కాదన్నారు.

# చూస్తూ ఊరుకోం!



బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, ప్రకాశ్‌గౌడ్, గూడెం మహిపాల్‌రెడ్డి, అరెకపూడి గాంధీలపై బీఆర్ఎస్ పార్టీ, ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే హరీశ్‌రావు తదితరులు రిట్ పిటిషన్ దాఖలు చేసిన విష యం తెలిసిందే. ఈ రెండు పిటిషన్లపై సోమవారం సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ వినోద్ చంద్రన్‌ల ధర్మాసనం విచా రణ చేపట్టింది. స్పీకర్ తరపున సీనియర్ న్యాయ వాది ముకుల్ రోహత్గీ వాదనలు విని పించగా.. పిటిషనర్ల తరపున సీనియర్ న్యాయవాదులు ఆర్యామ సుందరం, దామ శేషాద్రినాయుడు, పి.మోహిత్‌రావు వాదనలు వినిపించారు.

**ఇంకా ఎంత సమయం కావాలి?**

తొలుత పిటిషనర్ల తరపు న్యాయవాది శేషాద్రినాయుడు వాదనలు వినిపిస్తూ.. "బీఆర్ఎస్ పార్టీ నుంచి ఫిరాయించిన ఓ ఎమ్మెల్యే ఏకంగా కాంగ్రెస్ తరపున ఎన్నికల్లో పోటీ చేశారు. మరో ఎమ్మెల్యే ఆయన కుమార్తె కోసం ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ కండువా కప్పుకుని ప్రచారం చేశారు" అని పేర్కొన్నారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. తాము విచారణ జరుపుతున్నది ఎన్నికల ప్రచారంపై కాదని, అనర్హత పిటిషన్‌పై మాత్రమేనని, అందువల్ల పిటిషన్‌లో ఉన్న అంశాలను ప్రస్తావించాలని సూచించింది. పిటిషన్‌పై స్పందించేందుకు మీకెంత సమయం కావాలని స్పీకర్ కార్యదర్శి తరపు సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీని జస్టిస్ బీఆర్ గవాయి ప్రశ్నించారు. తమకు ఇంకా తగినంత సమయం కావాలని రోహత్గీ బదులిచ్చారు. ఈ సమయంలో పిటిషనర్ల తరపు మరో న్యాయవాది ఆర్యామ సుందరం జోక్యం చేసుకుంటూ.. "ఇప్పటికే పది నెలలు గడిచింది, మొదట్లోనే దీనిపై స్పీకర్ స్పందించి ఉంటే.. మిగతా ఏడుగురు ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించేవారు కాదు" అని ధర్మాసనం దృష్టికి తెచ్చారు.

**హక్కులకు సంబంధించిన అంశం ఇది**

అయితే తమకు ఇంకా సమయం కావాలని రోహత్గీ ఈ సందర్భంగా అభ్యర్థించారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. "తగినంత టైం అంటే ఎంత? అసెంబ్లీ గడువు ముగిసేంత సమయం కావాలా? మనం ప్రజాస్వామ్యంలో ఉన్నాం. ప్రజాస్వామ్యంలో రాజకీయ పార్టీల హక్కులకు సంబంధించిన అంశం ఇది. రాజకీయ పార్టీల హక్కులకు ఇబ్బంది కలుగుతుంటే మేం చూస్తూ ఊరుకోం" అని స్పష్టం చేసింది. సంపత్‌కుమార్, సుభాష్ దేశాయ్ కేసులో స్పీకర్ కోరిన 'తగినంత సమయం' అంశంలో సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పును రోహత్గీ ప్రస్తావించారు. దీనితో 'తగినంత సమయం' అంటే ఎంత అని రోహత్గీని జస్టిస్ బీఆర్ గవాయి ప్రశ్నించారు. "తగినంత సమయం అంటే రెండు నెలలు, మూడు నెలలు అని ఏదీ కూడా ఆ తీర్పులో ధర్మాసనం చెప్పలేదని రోహత్గీ బదులిచ్చారు.

**డిక్షనరీ ప్రకారం 'తగినంత సమయం' అంటే ఎంత?**

రోహత్గీ సమాధానంపై ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది. "డిక్షనరీ ప్రకారం 'తగినంత సమయం (రీజనబుల్ టైం) అంటే ఎంత? పది నెలలు రీజనబుల్ టైం కాదా? అయితే మీ దృష్టిలో రీజనబుల్ టైం అంటే ఎంతో చెప్పండి? మీరు చెప్పే రీజనబుల్ టైమ్‌కు గడువు అనేది ఉందా, లేదా? పోనీ మీరు రీజనబుల్ టైం చెప్పకపోతే.. మేమే ఓ గడువు విధిస్తాం. ఆ గడువులోపు దానిని పూర్తి చేయండి" అని జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ వినోద్‌చంద్రన్‌ల ధర్మాసనం పేర్కొంది. అయితే 'రీజనబుల్ వ్యక్తికి రీజనబుల్ టైం ఇవ్వాల'ని రోహత్గీ తిరిగి అభ్యర్థించారు. "రీజనబుల్ వ్యక్తి దృష్టిలో రీజనబుల్ టైం అంటే ఏంటీ, అసలు ఎంత సమయం కావాలి?" అని ధర్మాసనం ఆగ్రహంగా స్పందించింది. దీనికి బదులు ఇచ్చేందుకు రెండు, మూడు రోజులు సమయం కావాలని రోహత్గీ విజ్ఞప్తి చేయగా.. ధర్మాసనం అంగీకరించి తదుపరి విచారణను ఈనెల 18కి వాయిదా వేసింది.

**ధర్మాసనానికి అన్ని ఆధారాలు సమర్పించాం: మోహిత్‌రావు**

తెలంగాణలో ఉప ఎన్నికలు రావడం ఖాయమని బీఆర్ఎస్ తరపు న్యాయవాది పి.మోహిత్‌రావు పేర్కొన్నారు. సుప్రీంకోర్టులో విచారణ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు సంబంధించిన అన్ని ఆధారాలను ధర్మాసనానికి సమర్పించామని చెప్పారు. గతంలోని సుప్రీంకోర్టు తీర్పులు, హైకోర్టు సూచనలను స్పీకర్ పట్టించుకోకపోవడాన్ని వివరించామన్నారు.

# ఏపీ కులం సర్టిఫికెట్ తెలంగాణలో చెల్లదు

## పీజీ మెడికల్ అడ్మిషన్లలో హైకోర్టు తీర్పు

## ఏపీ సర్టిఫికెట్‌ను పరిగణనలోకి తీసుకుంటే.. తెలంగాణ ఏర్పాటు లక్ష్యం నీరుగారుతుంది

## అడ్వకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి వాదన



హైదరాబాద్, ఫిబ్రవరి 10 : ఏపీ ప్రభుత్వం జారీచేసిన కుల ధ్రువీకరణ పత్రం తెలంగాణాలో పీజీ మెడికల్ అడ్మిషన్లకు చెల్లబాటు కాదని హై కోర్టు కీలక తీర్పు వెలువరించింది. తెలంగాణ కుల ధ్రువీకరణ పత్రాలు సమర్పించాల్సిందేనని, ఈ అభ్యర్థులకే రిజర్వేషన్లు వర్తిస్తాయని స్పష్టంచేసింది. ఏపీ ప్రభుత్వం జారీచేసిన ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాల ద్వారా రిజర్వేషన్ క్యాటగిరీ కింద తన దరఖాస్తును అనుమతించేలా ఉత్తర్వులు ఇవ్వాలంటూ దాఖలైన పిటిషన్‌ను డిస్మిస్ చేసిం ది. రాష్ట్రానికి చెందిన నిర్దేశిత అధికారి జారీ చేసే ఎస్సీ/ఎస్టీ/బీసీ కుల ధ్రువీకరణ పత్రాలను సమర్పించిన అభ్యర్థులకే పీజీ మెడికల్ అడ్మిషన్లలో రిజర్వేషన్లు కల్పిస్తామన్న కాళోజీ నారాయణరావు వైద్య విశ్వవిద్యాలయ చర్యను సమర్థించింది. ఆ నిబంధనను సవాలు చేస్తూ దాఖలైన పలు పిటిషన్లపై తాతాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్‌పాల్, జస్టిస్ రేణుక యారాతో కూడిన ధర్మాసనం సోమవారం సుదీర్ఘంగా విచారణ జరిపింది. ఈ సందర్భంగా కాళోజీ వర్సిటీ, ప్రభుత్వ అడ్వకేట్ జనరల్ ఏ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ.. ఏపీకి చెందిన ఎస్సీ వర్గాలు తెలంగాణలో రిజర్వేషన్లు కోరడం సరికాదని అన్నారు. ఏపీ కుల ధ్రువీకరణ పత్రాన్ని తెలంగాణలో అమలు చేయాలని కోరడం చట్ట వ్యతిరేకమని తెలిపారు. రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టం షెడ్యూలు 5లో తెలంగాణలో ఏ కులాలు ఎస్సీలు, ఎస్టీ లు, బీసీలుగా ఉన్నాయో స్పష్టంగా ఉందని చెప్పారు. ఆ మేరకు రిజర్వేషన్ల అమలు ఉంటుందని అన్నారు. ఏపీ ఇచ్చిన ధ్రువీకరణ పత్రాన్ని అనుమతిస్తే తెలంగాణ ఏర్పాటు లక్ష్యం నీరుగారుతుందని చెప్పారు. ఒక రాష్ట్రంలోని ఎస్సీలను మరో రాష్ట్రంలో ఎస్సీలుగా పరిగణించాలని లేదని అ న్నారు. సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పు ప్రకారం రాష్ట్రంలో తీసుకున్న కులధ్రువీకరణ పత్రమే చెల్లుబాటు అవుతుందని చెప్పారు. ఇతర రాష్ట్రంలో ఎస్సీ/ ఎస్టీగా ఉన్నవారి పిల్లలు వలస రాష్ట్రంలో పుడితే వారి కులం అక్కడ షెడ్యూలులో లేకపోతే రిజర్వేషన్ క్లెయిం చేయడానికి వీల్లేదని, తెలంగాణలో కుల ధ్రువీకరణ పత్రాలు జారీచేసే అధికారాన్ని ప్రభుత్వం ఎమ్మార్వో, ఆర్డీవోలకు ఇచ్చిందని చెప్పారు. ఇరుపక్షాల వాదనల తర్వాత రాష్ట్ర ప్రభుత్వం/వర్సిటీల వాదనలను హైకోర్టు ఆమోదిస్తూ తీర్పు వెలువరించింది.

# చిలుకూరు ఆలయ అర్చకుడు రంగరాజన్‌పై దాడి దురదృష్టకరం

వ్యక్తిపై కాదు... ధర్మ పరిరక్షణపై జరిగిన దాడిగా భావించాలని స్పష్టం చేశారు. "కొన్ని దశాబ్దాలుగా రంగరాజన్ ధర్మపరిరక్షణకు, ఆలయాల వారసత్వ సంప్రదాయాలు, పవిత్రతను కాపాడేందుకు తపిస్తున్నారు... పోరాటం చేస్తున్నారు. రామరాజ్యం సభ్యులమని చెప్పి వెళ్లిన ఒక మూక రంగరాజన్ పై దాడి చేయడం వెనుక ఉన్న కారణాలు ఏమిటనేది పోలీసులు నిగ్గు తేల్చాలి. ఆ మూకను నడిపిస్తున్నది ఎవరో గుర్తించి కఠినంగా శిక్షించాలి. ఈ దాడిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీరియస్ గా తీసుకోవాలి. సనాతన ధర్మ పరిరక్షణ కోసం రంగరాజన్ నాకు పలు విలువైన సూచనలు అందజేశారు. టెంపుల్ మూమెంట్ అనే కార్యక్రమం ఏ దశలో ప్రారంభించాల్సి వచ్చిందో తెలియజేశారు. హిందూ ఆలయాల నిర్వహణ, ధర్మ పరిరక్షణపై ఆయన ఎంతో తపన పడుతున్నారు. రంగరాజన్ పై జరిగిన దాడిని ప్రతి ఒక్కరం ఖండించాలి. చిలుకూరు వెళ్లి రంగరాజన్ ను పరామర్శించి, అండగా ఉంటామని ఆయనకు భరోసా ఇవ్వాలని జనసేన తెలంగాణ విభాగానికి దిశానిర్దేశం చేశాను" అని పవన్ కల్యాణ్ వెల్లడించారు.

# ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక

ఎంతటి వారినైనా ఉపేక్షించవద్దని ముఖ్యమంత్రి అన్నారు. ఇసుక రవాణా పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని సూచించారు. ఇసుక అక్రమ రవాణా కట్టడి బాధ్యతలను కలెక్టర్లు, ఎస్పీలకు అప్పగించాలన్నారు.

**ఆ బాధ్యత హైడ్రాకు ఇవ్వాలి**

హైదరాబాద్‌లో ఇసుక అక్రమ రవాణా కట్టడి బాధ్యతను హైడ్రాకు అప్పగించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అన్ని ఇసుక రీచ్‌ల వద్ద కెమెరాలు, సోలార్ లైట్లను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. ఇసుక కోసం బుక్ చేసిన 48 గంటల్లోపు వినియోగదారుడికి అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.

# పోటెత్తిన భక్తులు..

## ప్రయాగ్‌రాజ్ సంగమం స్టేషన్ మూసివేత

ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న కుంభమేళాలో పవిత్రస్నానాలు ఆచరించేందుకు ఈరోజు(సోమవారం) భారీ సంఖ్యలో భక్తులు త్రివేణీ సంగమానికి తరలివస్తున్నారు. ఈ నేపథ్యంలో అప్రమత్తమైన అధికారులు ఎటువంటి ప్రమాదకర ఘటన జరగకుండా ఉండేందుకు ప్రయాగ్‌రాజ్ సంగమం రైల్వే స్టేషన్‌ను తాత్కాలికంగా మూసివేశారు. దీంతో రైలు ?ప్రయాణికులు ప్రయాగ్‌రాజ్ జంక్షన్‌ను ఆశ్రయించాల్సి వస్తోంది. ఇక్కడి పరిస్థితి సాధారణ స్థితికి చేరుకున్నాక, సంగమం స్టేషన్‌ను తిరిగి తెరుస్తామని అధికారులు చెబుతున్నారు. ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాకు ప్రతిరోజూ భక్తులు లక్షలాదిగా తరలివస్తున్నారు. దీంతో ప్రయాగ్‌రాజ్‌లోని రోడ్లపై విపరీతమైన ట్రాఫిక్‌జామ్ ఏర్పడుతోంది. ఇదేతరహాలో సంగమం రైల్వే స్టేషన్ వద్ద ప్రయాణికుల భారీ రద్దీ ఏర్పడుతోంది. దీనిని నివారించేందుకు ఈస్టేషన్‌ను మూసివేయాలని అధికారులు నిర్ణయించారు. మరోవైపు భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు రైల్వేశాఖ అదనపు రైళ్లను నడుపుతోంది. అలాగే కుంభమేళాకు వచ్చే భక్తులకు రైల్వే స్టేషన్లలో ప్రత్యేక సదుపాయాలు కల్పించారు.

# ఫ్రాన్స్ చేరుకున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఫ్రాన్స్ చేరుకున్నారు. ఆయన నేటి నుండి 14వ తేదీ వరకు ఫ్రాన్స్, అమెరికాలో పర్యటించనున్నారు. ఫ్రాన్స్‌లో రెండు రోజుల పాటు ఆయన పర్యటన కొనసాగుతుంది. ఈ పర్యటన నిమిత్తం భారత్ నుండి బయలుదేరిన ప్రధాని ప్యారిస్‌లో దిగారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్‌తో కలిసి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యాక్షన్ కమిటీ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించనున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఫ్రాన్స్‌లో పర్యటించడం ఇది ఆరోసారి. ఈరోజు ప్యారిస్‌లో అడుగుపెట్టిన ప్రధాని మోదీ 12వ తేదీ సాయంత్రానికి అమెరికాకు చేరుకోనున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ఆయన భేటీ కానున్నారు. పలు అంశాలపై వారి మధ్య ద్వైపాక్షిక చర్చలు జరగనున్నాయి.



# సగర శంఖారావానికి జూపల్లికి ఆహ్వానం

నాగర్ కర్నూల్ జిల్లా లో సగరులు ఉనికిని చాటేందుకు భారీ శంఖారావాన్ని ఏర్పాటుకు సమాయత్తం అవుతున్నారు. ఏ నెల న జరిగే ఏ భారీ సభకు మంత్రి జూపల్లి కృష్ణారావు గారిని ఆహ్వానించడానికి రాష్ట్ర అధ్యక్షుడు శేఖర్ సగర, నాగర్ కర్నూల్ అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సుధాకర్, యువజన అధ్యక్షుడు రాకేష్ సగర, గొబ్బూరి నరేష్ సగర ఆధ్వర్యం లో శంఖారావానికి ఆహ్వానించడం జరిగింది. అలాగే కల్వకుర్తి ఏమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ని ఆహ్వానించడం జరిగింది. అనంతరం జిల్లా వ్యాప్తంగా కరపత్రాల పంపిణి మరియు జన సమీకరణ ఏర్పాట్లు చురుకుగా జరిగేందుకు అందరూ సహకరించాలని ఆయన పేర్కొన్నారు. ఈ సభ లో సగరులు ప్రభుత్వ పతకాలు, విద్య, సంక్షేమ, నిర్మాణ రంగం, ఇతర రంగాల్లో వారికి తగిన ప్రాధాన్యత కల్పించేలా కృషి చేయాలని దాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడమే సభ ముఖ్య ఉద్దేశ్యాము.

# గుంటూరులో జరిగే ఏపీ వ్యవసాయ కార్మిక సంఘ ధర్నా జయ ప్రదం చేద్దాం

సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం. వేమయ్య యాదవ్,జిల్లా ప్రధాన కార్యదర్శి కదిరిప్ప

కదిరి,జన సముద్రం న్యూస్,ఫిబ్రవరి 10:-గుంటూరులో జరిగే ఏపీ వ్యవసాయ కార్మిక సంఘ ధర్నా జయ ప్రదం చేద్దామని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం. వేమయ్య యాదవ్, వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి కదిరిప్ప పిలుపు నిచ్చారు.సోమవారం పట్టణంలోని సీపీఐ పార్టీ కార్యాలయంలో ధర్నాకు సంభందించిన కర పత్రాలను విడుదల చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ వ్యవసాయ కార్మిక సంఘం ద్వారా గ్రామీణ పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని,రాష్ట్ర ప్రభుత్వం ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు మంజూరు చేస్తూ పేదల అభ్యున్నతికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో వ్యవసాయ కార్మిక సంఘం బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని తద్వారా పార్టీ బలోపేతం అవుతుందని ఆ దిశగా సంఘ నాయకులు కార్యకర్తలు గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ కార్మికులందరినీ సమీకరించ సంఘ సభ్యత్వాలు చేర్పించాలని తెలిపారు.ఈనెల 24వ తేదీన తాడేపల్లి పంచాయతీ రాజ్ గ్రామీణ శాఖ కమిషనర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న వ్యవసాయ కార్మికులు ఉపాధి కూలీలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని తెలిపారు.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అన్ని గ్రామాలలో పనులు మొదలు పెట్టాలని డిమాండ్ చేశారు.పని ప్రదేశాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని మేట్లకి ఇవ్వాల్సినటువంటి ఐదు రూపాయల పారితోషికం ఇవ్వాలని,మెటీరియల్ కాంపోనెంట్ పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వమే భరించి పథకంలో నిధులు పక్కదారి పట్టకుండా చూడాలని,కూలీలు భద్రత కోసమే వచ్చిన ఈ పథకంలోని నిధులన్నీ వారికే కేటాయించాలని డిమాండ్ చేశారు.ఉపాధి



హామీలో కాంట్రాక్టర్లను యంత్రాలను నిషేధించాలని,పని ప్రదేశంలో ప్రమాదాలలో మరణిస్తే 10 లక్షల ఎక్స్ గ్రేసియా ఇవ్వాలని వడదెబ్బ,గాయాల పాలైతే మెరుగైన ఆరోగ్య సేవలు అందించాలన్నారు. సంవత్సరంలో ప్రతి కూలీకి 12, vela రూపాయలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం సహాయ కార్యదర్శి రమణ ,ఆదెప్ప, సీపీ ఐ నాయ కులు పవన్,జిల్లా కౌన్సిల్ సభ్యులు కవిత, కొండయ్య,శ్రీనివాసులు లక్ష్మి దేవి, తిప్పన్న, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుది రైతు రాజ్యం

**రైతు వ్యవసాయానికి 9 గంటలు నాణ్యమైన విద్యుత్**

**40 వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్ పార్మర్లు రైతులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**

కొత్త చెరువు,జన సముద్రం న్యూస్, ఫిబ్రవరి 10:-ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ది రైతు రాజ్యమని పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు.కొత్తచెరువు మండల కేంద్రంలో రైతులకు వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల పంపిణీ కార్యక్రమం తో పాటు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో పాటు ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.ఈ రోజు 40 వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను రైతులకు అందించామని గొప్పగా చెప్పుకొనే విధంగా ఇది మంచి ప్రభుత్వం అని చెప్పుకోవడానికి ఇదే నిదర్శనం అన్నారు.రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది అనేది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గొప్ప ఆలోచన అన్నారు.పుట్టపర్తి నియోజక వర్గంలోని కొత్తచెరువు,బుక్కపట్నం పుట్టపర్తి రూరల్ మండలాలకు సుమారు 40 విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు మంజూరయ్యాయని వీటి విలువ సుమారు 1.72 కోట్లు ఉన్నారు.ఈ ఖర్చును ప్రభుత్వమే భరించి రైతుల నుంచి సర్వీస్ కు రూ.10,600 లు మాత్రమే వసూలు చేస్తోందని గుర్తు చేశారు. అదేవిధంగా విద్యుత్ ఏ ఈ కార్యాలయం 23 లక్షలతో భవనాన్ని నిర్మించామని అన్నారు.రైతుల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పని చేస్తున్నారని తెలిపారు.వైసిపి పాలనలో విద్యుత్ వ్యవస్థ పూర్తిగా భ్రష్టు పట్టిందని పేర్కొన్నారు. దేశంలో 70 శాతం మంది రైతులు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని గుర్తు చేశారు.పూర్వం రైతులు పాడిపంటలతో కుటుంబాలు కలకలలాడేటివిని



నేడు ఆ పరిస్థితి లేదన్నారు.రైతులు వ్యవసాయ సాగుకు పెట్టులేక పెట్టుబడులు పెట్టలేక వెనుకడుగు వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్కువ పెట్టుబడి తో లాభసాటి పంటలు సాగు చేసుకోవాలని రైతులకు సూచించారు.దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క రైతుకు వ్యవసాయ విద్యుత్ సర్వీసులు అందజేస్తామని తెలిపారు.ట్రాన్స్ ఫార్మర్ల కోసం రైతులు ఎవరు వ్యవసాయ అధికారులకు కానీ స్థానిక ప్రజా ప్రతినిధులకు కానీ వీటి కోసం డబ్బులు ఇవ్వద్దని సూచించారు.విద్యుత్ సర్వీసులు,ట్రాన్స్ఫార్మర్లు కావాల్సిన రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొస్తే తక్షణం వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్ కో ఈ శివరాముడు,ఏఈ లు వెంకటేష్ నాయక్,చంద్ర నాయక్,శ్రీనివాసులు,టీడీపీ మండల నాయకులు కన్వీనర్లు వలిపి శ్రీనివాసులు,రామకృష్ణ మల్లిరెడ్డి,విజయ్ కుమార్,టీడీపీ సీనియర్ నాయకులు సామకోటి ఆదినారాయణ,బంగారు కృష్ణమూర్తి,వల్లపు సోమశేఖర్ ,బైరాపురం సర్పంచ్ రవి,కేశాపురం లక్ష్మీనారాయణ రెడ్డి మరవ కుంటపల్లి మాజీ సర్పంచ్ రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో జరిగిన సీఎంఈ క్లాసులు.

**ముఖ్య అతిథులుగా విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షులు టి రాజా సిద్ధార్థ, హైదరాబాద్ యశోద హాస్పిటల్ వైద్యులు. డాక్టర్ కిషన్, డాక్టర్ పుష్పక్ రెడ్డి.**

**గ్రామీణ వైద్యులకు సీజనల్ వ్యాధులు పట్ల అవగాహన కల్పించిన శ్రీకృష్ణ హాస్పిటల్ వైద్యులు జి. రాజశేఖర్ రెడ్డి.**

**రాష్ట్ర అధ్యక్షులు, మరియు జిల్లా కమిటీ వారి ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన, మాచర్ల డివిజన్ నూతన కార్యవర్గ కమిటీ సభ్యుల ఎంపిక.**




జన సముద్రం న్యూస్ మాచర్ల, ఫిబ్రవరి 10.మాచర్ల నియోజకవర్గం, మాచర్ల పట్టణంలో ఆదివారం (09-02-25)రోజు ఆంధ్రప్రదేశ్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో, మాచర్ల డివిజన్లో యశోద హాస్పిటల్, మరియు మాచర్ల శ్రీకృష్ణ హాస్పిటల్ వారిచే గ్రామీణ వైద్య మిత్రులందరికీ సీఎం ఈ క్లాసులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మాచర్ల డివిజన్లోని నాలుగు మండలాల నుంచి 200 మంది గ్రామీణ వైద్యులు హాజరయ్యారు. యశోద హాస్పిటల్ న్యూరాలజీ డాక్టర్ కిషన్ మరియు ఆర్థోపెడిక్ డాక్టర్



పుష్పక్ రెడ్డి మాట్లాడుతూ ఆర్ఎంపీ వైద్యులు, రోడ్ల మీద జరిగే యాక్సిడెంట్లు ఏమైనా ఉంటే వాటికి ఫస్ట్ ఎయిడ్ చేసి, సమీపంలోని ఆసుపత్రికి తరలించి పేషెంట్ కి తగిన సమయంలో వైద్య సదుపాయం అందించగలరని తెలిపారు.అలాగే శ్రీకృష్ణ హాస్పిటల్ వైద్యులు జి.రాజశేఖర్ రెడ్డి ఆర్ఎంపీ వైద్య మిత్రులకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన, మరియు వైద్య సలహాలు, సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మెడికల్ ప్రాక్టీషనర్స్ రాష్ట్ర అధ్యక్షులు అయినటువంటి టి.రాజా సిద్ధార్థ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఆయన సమక్షంలో, మాచర్ల డివిజన్లో నూతన కార్యవర్గ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులుగా శ్రీనివాసరాజు, మాచర్ల డివిజన్ అధ్యక్షులుగా ఎం.సిద్దేశ్వరాచార్యులు, ఉపాధ్యక్షులుగా ఎన్. ప్రవీణ్ కుమార్, కార్యదర్శిగా ఎం. శ్రీనివాస శర్మ, కోశాధికారిగా షేక్. అమీర్ లను నూతన కార్యవర్గ కమిటీగా నియమించి, వారిచే ప్రమాణ స్వీకారం చేయించారు. అలాగే రాష్ట్ర అధ్యక్షులు రాజా సిద్ధార్థ మాట్లాడుతూ, ఆర్ఎంపీలు ప్రాథమిక వైద్యం మాత్రమే చేయాలని, ప్రతి సంవత్సరం సంఘానికి రెన్యువల్ కట్టుకొని, సంఘానికి కట్టుబడి వైద్యం చేసుకుని, గ్రామాలలో మరియు పట్టణాలలో మంచి గుర్తింపు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు తోపాటు, జిల్లా జనరల్ సెక్రటరీ రామారావు, కోశాధికారి నాగేశ్వరరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ వేణుగోపాల్, జిల్లా కమిటీ సభ్యులు మరియు, మాచర్ల డివిజన్ గ్రామీణ వైద్య మిత్రులందరు పాల్గొన్నారు.

# కదిరి పట్టణ పరిధిలో గోశాల ఏర్పాటు చేసి గోవులను గోశాలకు తరలించాలి

**ఆర్ డి ఓ కి వినతిపత్రం అందించిన హిందూ ధార్మిక సంస్థలు.**

కదిరి,జన సముద్రం న్యూస్,ఫిబ్రవరి 10:-

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ మత్ ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దర్శనం నిత్యం భక్తులు వందల సంఖ్యలో వస్తూ ఉంటారు.శ్రీ వారికి ముక్కు బడిగా కొద్ది మంది గోవులను దానంగా వదిలి వెళ్ళడం జరుగుతోంది.అలా వదిలి వెళ్లిన గోవులను ఆలయ అధికారులు పట్టించుకోక పోవడం వల్ల నిత్యం కదిరి పట్టణంలో ఏదో ఒక చోట రోడ్డు ప్రమాదాల కారణంగా గాయాలు పాలు అవుతున్నాయి కొన్ని కొన్ని సందర్భాల్లో చనిపోతున్నాయి.శ్రీ వారి దర్శనం కోసం వచ్చే భక్తుల వద్ద గోసంరక్షణ పేరుతో విరాళాలు సేకరిస్తున్నారు తప్ప గోవులను ( వీధుల్లో ) సంరక్షించడంలో చొరవ చూపడం లేదు.ఆలయ అధికారులకు ఆదాయం మీద ఉన్న శ్రద్ధ గోవులను సంరక్షించడంలో లేదని శ్రీ వారికి సంబంధించిన స్థలంలో గోశాలను కదిరి పట్టణానికి 3 లేదా 5 కిలోమీటర్ల పరిధిలో ఏర్పాటు చేసి గోవులను గోశాలకు తరలించాలని,అదే విధంగా కదిరి పట్టణ జనాభా క్రమంగా పెరుగుతూ వస్తోందని దానికి అనుగుణంగా హిందువులకు కంటూ ఒక స్మశాన వాటిక లేదంటూ ఎవరైనా కాలం చేస్తే కాలువలు చెరువులు రోడ్డుకు ఇరువైపులా పూడ్చాల్సిన పరిస్థితి ఏర్పడిందని వరదలు,రోడ్డు విస్తరణ కారణంగా ఆ సమాధులను తొలగించడం జరుగుతోందని కదిరి పట్టణ ప్రజలు,హిందూ ధార్మిక సంస్థల తరపున ఆర్ డి ఓ కి విన్న వించుకుంటున్నామని విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్,హిందూ ధార్మిక సంస్థలు ప్రజా ఫిర్యాదుల కార్యక్రమంలో



వినతి పత్రం అందించడం జరిగింది.ఆర్ డి ఓ వెంకట సన్యాసి శర్మ సానుకూలంగా స్పందించి సాధ్యం అయినంత తొందరగా ఈ సమస్యలకు అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మధుసూదన్ రెడ్డి,సాయి కుమార్ యాదవ్, వక్కల సుధాకర్,లక్ష్మణ కుటాల,గణేష్ నాయక్,రాజేంద్ర ప్రసాద్,పవన్ కుమార్, కుమ్మర సోమ శేఖర్, సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల కోసం కూటమి ప్రభుత్వం కృషి

## ఇక నుంచి మధ్యాహ్న భోజన పథకం లో సన్నబియ్యం : గంధం



జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 10, వెల్దుర్తి మండలం.

మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా విద్యార్థులకు ఇకపై సన్న బియ్యం భోజనం అందించాలని క్యాబినెట్ నిర్ణయించిందని పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండల జనసేన పార్టీ అధ్యక్షులు గంధం మల్లయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకంపై మంత్రి వర్గం చర్చించగా మెనూ లో తీసుకొచ్చిన మార్పులకు మంత్రి లోకేష్ వివరణ ఇచ్చారన్నారు. ప్రాంతాల వారీగా పిల్లలు ఇష్టపడి తినే ఆహారాలను మెనూలో చేర్చడం జరుగుతుందని, లోకేష్ చేసిన సన్నబియ్యం ప్రతిపాదనకు నాదెండ్ల మనోహర్ సహా ఇద్దరు మంత్రులు అంగీకారం తెలిపారని మల్లయ్య వివరించారు.



## తాళ్లూరి సాంబశివరెడ్డి

## 11వ వర్ధంతి సందర్భంగా 2000 మందికి అన్నదానం

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా చింతలపూడి మండలం ఫిబ్రవరి10

చింతలపూడి మండలం ఎర్రగుంటపల్లి గ్రామం లో కీర్తిశేషులు గౌరవనీయులు మాజీ సర్పంచ్ శ్రీ తాళ్లూరి సాంబశివరెడ్డి 11 వ వర్ధంతి సందర్భంగా ముఖ్యఅతిథిగా చింతలపూడి శాసనసభ్యులు గౌరవనీయులు సొంగా.రోషన్ కుమార్ మాజీ ఏఎంసీ శ్రీ జగ్గవరపు ముత్తారెడ్డి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయ కురాలు సాంబశివ రెడ్డి విగ్రహం వద్ద వారి సతీమణి మాజీ జడ్పిటిసి శ్రీమతి తాళ్లూరి రాధా రాణి వారి ఆధ్వర్యంలో గోలి శాంతా రెడ్డి వైవి సత్యనారాయణ రామాంజనేయ చారి వడ్లమాని వెంకటేశ్వర రెడ్డి, విజయభాస్కర్ రవి శ్రీను ఎస్.కె బాజీ పైడిమర్ల.రవి చంద్రారెడ్డి అంజయ్య జగదీశ్వర్ రెడ్డి గారపాటి సత్యనారాయణ కుప్పాల సోమయ్య తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మరియు ప్రజలు పెద్దలు నాయకులు అందరూ కలిసి సాంబశివ రెడ్డి నివాళు లర్పించడం అన్నసంతర్పణ కూడా జరిగినది





## ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి రాజశేఖరం

## నామినేషన్ పర్వానికి తరలివచ్చిన జనసంద్రం

గణ సముద్రం ఏలూరు జిల్లా చింతలపూడి ఫిబ్రవరి 10 కూటమి బలపరిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం నామినేషన్ పర్వానికి చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ నేతృత్వంలో 200 పైగా వాహనాలలో వేలాదిమంది కూటమిపార్టీల నేతలు, కార్యకర్తలు మద్దతుగా తరలివచ్చారు. సోమవారం ఏలూరులో నామినేషన్ వేయబోతున్న ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖరం విజయాన్ని కాంక్షిస్తూ స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున కార్లలో తరలివచ్చిన నేతలతో చింతలపూడి-ఏలూరు రోడ్డు కిక్కిరిసిపోయింది. కిలోమీటర్ల కొద్ది సాగిన కార్ల కాన్వాయ్ ఆకర్షణీయంగా నిలిచింది నాలుగు మండలాల నుండి అశేషం గా తరలివచ్చిన కూటమి నాయకులు, కార్యకర్తలు వంగూరు అడ్డరోడ్డు వద్ద నుండి భారీ ర్యాలీగా బయలుదేరి జిల్లా పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. అక్కడనుండి ప్రద ర్శనగా వేలాదిగా తరలివచ్చిన కార్యకర్తలు, నాయకులతో ర్యాలీగా కలెక్టర్ కార్యాలయానికి చేరుకొని నామినేషన్ దాఖలు చేశారు.పార్టీ ఆదేశాల మేరకు సమాచారాన్ని అందుకొని పెద్ద ఎత్తున తరలి వచ్చిన కేడర్ ను ఎమ్మెల్యే రోషన్ కుమార్ అభినందించారు



## పంచాయతీ విలీన ప్రక్రియ

## అనంతరం అభివృద్ధిపై దృష్టి: ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి

జన సముద్రం న్యూస్ విజయపురిసౌత్, ఫిబ్రవరి 10. నాగార్జున సాగర్ లోని అంత ర్భాగమైన విజయపురిసౌత్ కాలనీ ప్రజల చిరకాల వాంఛ అయిన పంచాయితీ కళ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తీర్చిందని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. సోమవారం విజయపురి సౌత్ లో స్థానికులు ఎమ్మెల్యే జూలకంటిని కలిసి పలు అభివృద్ధి పనుల గురించి అడిగారు.దీనికి స్పందించిన ఎమ్యెల్యే పంచాయితీలో విలీన ప్రక్రియ అనంతరం ప్రభుత్వానికి భూములు స్వాధీనం అయిన తరువాత ఎంత మేర మిగులు భూములు ఉన్నాయని విధానపరంగా చర్చించాల్సి ఉంటుందని అన్నారు. మిగులు భూములు పేదల నివాసాల నిర్మాణానికి ఎంత మేర ఇవ్వగలుగుతాము నిర్మాణాలకు విధానపరమైన అనుమతులు ఇస్తారా లేదా అనే అంశాలను చర్చించాల్సి ఉంటుందని ఆయన అన్నారు. విజయపురిసౌత్ గ్రామం పంచాయితీ ఏర్పాటు తో అభివృద్ధి చెందుతుందన్నారు.

## కూటమి ప్రభుత్వం లో గ్రామాల్లో ప్రగతి వెలుగులు

### - కోదండరాముని గుడి ప్రతిష్ఠ మహోత్సవానికి హాజరైన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి





ఓడి చెరువు, జన సముద్రం న్యూస్, ఫిబ్రవరి 10:-ఆంధ్రప్రదేశ్ కు దశ దిశ ఉన్న నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు.ఓడిచెరువు మండలం చౌడం పల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన కోదండ రాముని ఆలయ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి సోమవారం విచ్చేసిన సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లి రఘునాథరెడ్డి మీడియాతో మాట్లాడారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 8 మాసాలలోనే సంక్షేమం,అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తోందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గ్రామాల్లో ప్రగతి వెలుగులు వచ్చాయిని గుర్తు చేశారు. చౌడంపల్లి గ్రామస్తుల ఆహ్వానం మేరకు గ్రామానికి విచ్చేసి నూతనంగా నిర్మించిన ఆలయాన్ని సందర్శించారు. ఆలయంలో సీతా రామలక్షణుడు, ఆంజనేయ స్వామి ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు అందుకున్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మండల కన్వీనర్ జయచంద్ర,టీడీపీ నాయకులు రాజారెడ్డి,శివారెడ్డి,కృష్ణమూర్తి,సోమశేఖర్,హనుమంతు రెడ్డి,తిప్పన్న,బోరు రమణ కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలందరికీ ఏసుక్రీస్తు దీవెనలు ఉండాలి: మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి

జన సముద్రం న్యూస్ విజయపురిసౌత్, ఫిబ్రవరి 10. ప్రజలందరికీ ఏసుక్రీస్తు దీవెనలు ఉండాలని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి ఆకాంక్షించారు.మాచర్ల మండలం విజయపురిసౌత్ లోని గ్లోరి ఆఫ్ క్రైస్ట్ చర్చిలో 40 దినాల ఉపవాస ప్రార్ధనలు ముగింపు సందర్భంగా నిర్వహించిన పరిశుదాత్మక వేడుకకు మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి సోమవారం హాజరయ్యారు.ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ డా.రెవరెండ్ దానియేలు ఆధ్వర్యంలో నాగార్జునుడు నడయాడిన ఈ ప్రాంతంలో 40 రోజుల పాటు ఉపవాస దీక్షలు చేపట్టడం అభినందనీయం అన్నారు.దైవ కార్యక్రమంలో పాల్గొన్న క్రైస్తవ విశ్వాసులు,భక్తులకు దేవుని ఆశీస్సులు ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు జూలకంటి అక్కిరెడ్డి,మాచర్ల మండల టీడీపీ అధ్యక్షుడు నేరేటి వీరాస్వామి యాదవ్, విజయపురిసౌత్ టీడీపీ అధ్యక్షుడు బొల్లా వెంకటేశ్వర్లు చౌదరి,గుండాల శ్రీను,మత్యకారుల సంఘం అధ్యక్షుడు అప్పలరాజు,ఎరిపల్లి వెంకటేశ్వర్లు,ఆడెపు కోటయ్య, డా.బసివిరెడ్డి, సత్తిబాబు,గోపిరెడ్డి,ఘంటా ధనుంజయరావు, మస్తాన్,నర్సింహులు,రామ్ చంద్ తదితరులు పాల్గొన్నారు



## గ్రామ అభివృద్ధికి ఎల్లప్పుడు తోడపడతాను : పంగులూరి. పుల్లయ్య.

జనసముద్రం న్యూస్ కారంపూడి, ఫిబ్రవరి 10.గ్రామ అభివృద్ధికి ఎల్లప్పుడూ తోడ్పడతానని రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యదర్శి పంగులూరి.పుల్లయ్య అన్నారు. కారంపూడి మండలం ఒప్పిచర్ల గ్రామంలో శరవేగంగా జరుగుతున్న సి.సి రోడ్డు పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి హయాంలో ఒప్పిచర్ల గ్రామం అభివృద్ధికి నోచుకోలేదంటూ అయన అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, మాచర్ల శాసనసభ్యులు జూలకంటి. బ్రహ్మానంద రెడ్డి చొరవతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తున్నామని అయన అన్నారు. గ్రామంలో ప్రతి రహదారిని కూడా సి.సి రోడ్డు వేసేందుకు ప్రణాళికలను రూపొందించమన్నారు. రెండు సంవత్సరాల్లో గ్రామం లో ప్రతి రహదారికి సీ.సీ రోడ్డు వేయడం జరిగిద్దన్నారు. మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ప్రత్యేక చొరవతోనే మాచర్ల నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని పంగులూరి. పుల్లయ్య అన్నారు.



## పేకాట స్థావరం పై పోలీస్ ల దాడి - నాలుగురు వ్యక్తులు అరెస్టు, రూ.45,250/- నగదు మరియు 4 సెల్ ఫోన్లు సీజ్

జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 10, మాచర్ల రూరల్.పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఐపిఎస్ ఆదేశాల మేరకు సోమవారం మధ్యాహ్నం 3.40 నిమిషాల ప్రాంతంలో మాచర్ల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కంభంపాడు గ్రామ శివారు పొలాలలో పేకాట ఆడుతున్న వారిని తమ సిబ్బందితో కలిసి మాచర్ల రూరల్ ఎస్ఐ రవి కుమార్ దాడులు నిర్వహించారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుండి 45,250/- నగదు, మరియు 4 సెల్ ఫోన్ లు స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రూరల్ ఎస్ఐ మాట్లాడుతూ మాచర్ల రూరల్ స్టేషన్ పరిధిలో ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎస్పీ ఆదేశాల మేరకు చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# పశువులను కోల్పోయిన రైతులకు ఆర్థిక సహాయం

మడకశిర,జన సముద్రం న్యూస్,ఫిబ్రవరి 10:అడవి జంతువుల వల్ల నష్టపోయిన 3 రైతులకు ఆర్థిక సహాయం అందజేసిన జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్,మరియు స్థానిక శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు సోమవారం మడకశిర ఎమ్మార్వో కార్యాలయం ఆవరణలో వ్యవసాయ గోడౌన్ నందు పీజేఆర్ఎస్ కార్యక్రమం అనంతరం జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో పెనుగొండ అటవీ క్షేత్ర పరిధిలో మడకశిర నియోజకవర్గంలో వన్య ప్రాణుల వల్ల పశువులను గొర్రెలను మేకలను కోల్పోయిన రైతులకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా,మరియు స్థానిక శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు చేతుల మీదుగా రైతులకు చెక్కులు పంపిణీ చేశారు.తిమ్మప్ప,మదన గుంట గ్రామం గుడిబండ మండలం చిరుత పులి దాడిలో మూడు సంవత్సరాలు వయసు గల ఎనుము దూడ మృతి 10,000 రూపాయలు చెక్కు.2. శ్రీ రంగనాథ్ గుణ మోర్ బగల్ గ్రామం చిరుతపులి దాడిలో మేక మృతి 12,000 రూపాయలు చెక్3. శ్రీ నారాయణ,కళ్ళు మర్రి గ్రామం మడకశిర మండలం చిరుత పులి దాడిలో మేక మృతి 6000 రూపాయలు చెక్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్,శ్రీ సత్య సాయి జిల్లా అటవీ శాఖ అధికారి చక్రపాణి,మాజీ ఎమ్మెల్సీ తిప్పయ్య స్వామి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా ఫిర్యాదుల పై వాస్తవాలు విచారించి చట్ట పరిధిలో న్యాయం చేయండి

### జిల్లా ఎస్పీ శ్రీమతి వి. రత్న

### జిల్లా పోలీస్ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు 58 పిటీషన్లు



పుట్టపర్తి, జన సముద్రం న్యూస్, ఫిబ్రవరి 10:-ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చిన పిటీషన్ల పై చట్టపరిధిలో విచారించి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ వి.రత్న ఆదేశించారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతీ సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ( పి జి ఆర్ ఎస్) కార్యక్రమాన్ని ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయంలోని పోలీసు కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎస్పీ నేతృత్వంలో చేపట్టారు. జిల్లా నలమూలల నుండీ విచ్చేసిన ప్రజల నుండీ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 58 పిటీషన్లు వచ్చాయి. వృద్ధులు వికలాంగులు నడవలేని వారికి మరియు మహిళలకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ అర్జీలను పరిశీలించారు.భార్యాభర్తల గొడవలు,కుటుంబ సమస్యలు,రస్తా వివాదాలు, ఆన్లైన్ మోసాలు అంశాలపై ఫిర్యాదులు అందాయి.ఈ ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని జిల్లా ఎస్పీ సంబంధిత పోలీసు అధికారులను ఫోన్ ద్వారా ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్,ఏ ఆర్ డి ఎస్ పి శ్రీనివాసులు, ఎస్బి సిఐ బాలసుబ్రహ్మణ్యం రెడ్డి,లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి సిబ్బంది ఉన్నారు.

## 12న వాసవి క్లబ్ మాచర్ల చెన్నకేశవ ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం.

జన సముద్రం న్యూస్ మాచర్ల ఫిబ్రవరి 10.

మాచర్ల పట్టణంలో, వాసవి క్లబ్ మాచర్ల చెన్నకేశవ ఆధ్వర్యంలో, నాగులవరం ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల సహకారంతో ఈనెల 12న, ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు అధ్యక్ష కార్యదర్శులు భవనాసి రవితేజ, బత్తుల వీరబ్రహ్మం తెలిపారు. సోమవారం వాసవి క్లబ్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ, స్థానిక రామప్ప దేవాలయంలో బుధవారం ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిబిరంలో కాళ్ల నొప్పులు, ఒళ్ళు నొప్పులు, తెల్ల మచ్చలు, షుగరు, పక్షవాతం, బిపి, రోగులకు డాక్టర్ సుధాకర్ పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా అందజేస్తారని తెలిపారు. ఈ సమావేశంలో వాసవి క్లబ్ జోన్ చైర్మన్ ఓరుగంటి చెన్నకేశవరావు, కోశాధికారి బచ్చు రాజ్ కుమార్, ఫాస్ట్ ప్రెసిడెంట్ లు మేడం నాగేశ్వరావు, తిరివీధి వెంకట నాగేశ్వరావు, రీజియన్ సెక్రెటరీ చుండూరు సత్యనారాయణ తదితరులు పాల్గొంటారనీ తెలిపారు.

## ప్రొద్దుటూరు లో చైర్మన్ ముక్కా.రూపానంద రెడ్డి



ఉమ్మడి కడప జిల్లా జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 10ఆంధ్రప్రదేశ్. కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కి సంబంధించిన 40 ఎకరాల స్థలాన్ని రామచంద్ర రెడ్డి గారితో పరిశీలించిన ముక్కా రూపానంద రెడ్డి ప్రొద్దుటూరు శివారు ప్రాంతం నందు కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కి కేటాయించిన 40 ఎకరాల స్థలాన్ని అభివృద్ధి చేసి ప్రజలకు ప్లాట్లను అందుబాటులోకి సత్వరమే ప్రయత్నం చేస్తున్నామని ముక్కా రూపానంద రెడ్డి తెలిపారుకడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ గా ఈ సంస్థను అభివృద్ధి పథంలో తీసుకెళ్లడానికి తన వంతు బాధ్యత నిర్వహిస్తానని రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇంచార్జి కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కారూపానంద రెడ్డి తెలిపారుకడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ లో ఉన్న ప్రాంతాల అభివృద్ధి ధ్యేయంగా ముందుకు వెళ్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చిన ముక్కా రూపానంద రెడ్డి ఈ కార్యక్రమం లో రామచంద్రారెడ్డి కడప అర్బన్ డెవలప్మెంట్ కి సంబంధిచిన అధికారులు పాల్గొన్నారు.




## విద్యార్థినులకు నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ

జనసముద్రం న్యూస్, జ్ఞాన పురం, విశాఖపట్నం,ఫిబ్రవరి,10,

భారతదేశంలో ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 10న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం (ఎన్ డి డి) జరుపుకుంటారు. 1-19 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న పిల్లల పేగు పురుగుల ఇన్ఫెక్షన్లకు చికిత్స, పిల్లల ఆరోగ్యం, పోషకాహారం మరియు విద్యను మెరుగుపరచడం ఈ రోజు లక్ష్యం. ఈ సందర్భంగా సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేసారు. జ్ఞానపురం సచివాలయానికి చెందిన ఆశా వర్కర్ శ్రీమతి వేలంకన్ని విద్యార్థులకు మాత్రలు అందించారు. పేగు పురుగులు రక్తహీనత, తక్కువ శరీర బరువు మరియు బలహీనమైన పెరుగుదలతో సహా దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలను కలిగిస్తాయి. నులిపురుగుల నిర్మూలన ద్వారా పిల్లలు పూర్తి ఆరోగ్య సామర్థ్యాన్ని చేరుకోవచ్చు. పాఠశాలలు, కళాశాలలు, అంగన్‌వాడీల్లో ఈ రోజు పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలను ఒకే డోస్ వేస్తారని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ కె. మనోక్యకుమారి తెలిపారు. పేగు పరాన్నజీవి పురుగుల చికిత్స కోసం ఎన్ డి డి ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజారోగ్య ప్రచారం అని ఆమె చెప్పారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ షైజీ విద్యార్థులు సంపూర్ణ విద్య మరియు ఆరోగ్యవంతమైన జీవితాన్ని పొందేందుకు వారి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ప్రోత్సహించారు.



## ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్ ఏర్పాటు

లక్కిరెడ్డిపల్లె జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 10లక్కిరెడ్డిపల్లి మండలంలో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్ ఏర్పాటు చేయడమైనది నూరు శాతం ప్రకృతి వ్యవసాయంలో పండించిన కూరగాయలు మాత్రమే ఇక్కడ అమ్మడం జరుగుతుంది ఈ కూరగాయలు తినడం వల్ల మన ఆరోగ్యం అలాగే బీపీ షుగర్ ఎటువంటి రోగాలు రాకుండా మనము కాపాడుకోవచ్చు,ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు ఏర్పాటు చేయడం జరిగింది ఈ స్టాల్లో కూరగాయలు ఆకుకూరలు, దుంప జాతులు తీగజాతి కూరగాయలు అన్నీ కూడాఉంటాయి ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల స్టాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది లక్కిరెడ్డిపల్లి మండలంలో పనిచేసే క్యాడర్స్ మరియు రైతుల పొలాలలో నూరుశాతం తన పొలంలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్నది ఆమె పొలంలో పండించిన కూరగాయలే కాకుండా ఈ గ్రామానికి సంబంధించిన రైతులు గాని ఇక్కడ పనిచేసే క్యాడర్స్ గాని వాళ్ళ పొలాల్లో పండే కూరగాయలన్నీ కూడా సేకరించి ఇక్కడ స్టాల్ గా ఏర్పాటు చేయడం జరిగింది, మండలానికి సంబంధించిన ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ వెంకటరమణ మోడల్ మేకర్ సరస్వతి మండల యూనిట్ ఇన్చార్జిలు గంగిరెడ్డి,చంద్రమోహన్ రెడ్డి,షాహీరు భాష,లక్ష్మీదేవి, నాగమణి, ఐసిఆర్పిలు రైతులు హాజరు కావడం జరిగింది.



## బండపల్లిలో తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

రామాపురం, జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 10:-

రామాపురం మండలం, బండపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఏర్పాటుచేసిన టిడిపి జెండాను సోమవారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... రామాపురం మండలంలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరూ పార్టీ బలోపేతానికి మరింత కృషి చేయాలన్నారు. మండలంలో టిడిపి సభ్యత నమోదు కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని అధిక సంఖ్యలో సభ్యత్వం పొందేలా చూడాలన్నారు. అనంతరం మంత్రివర్యులు పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తల ఇంటికి వెళ్లడం జరిగింది.



## ఘనంగా ఆలయ వార్షికోత్సవ వేడుక - వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి

జన సముద్రం న్యూస్, రెంటచింతల ఫిబ్రవరి 10.పాలువాయి జంక్షన్ గణపతి ఆలయ వార్షికోత్సవ వేడుక సోమవారం ఘనంగా జరిగింది. వేకువ జాముననే ప్రత్యేక పూజలు చేశారు, శాంతిహోమం నిర్వహించారు. వేడుకలో మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి పాల్గొన్నారు. ఆలయ అర్చకులు సాంప్రదాయం ప్రకారం స్వాగతం పలికారు. స్వామికి పట్టువస్త్రాలు సమర్పించి అనంతరం ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. దేవతామూర్తుల కళ్యాణం కనులపండువగా జరిగింది. భక్తులకు అన్నదానం ఆలయ కమిటీ ఛైర్మన్ పాశం లచ్చిరెడ్డి ఆద్యంలో నిర్వహించారు. ఎస్సై నాగార్జున బందోబస్తు ఏర్పాటు చేశారు.

# సిమెంటు రోడ్లు నాణ్యతగా చేపట్టాలి

**- బండపల్లిలో సిమెంట్ రోడ్డును ప్రారంభించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**





రామాపురం, జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 10:-రాయచోటి నియోజకవర్గంలో నిర్మించే సిమెంట్ రోడ్లు నాణ్యతగా చేపట్టాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రామపురం మండలం, బండపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన సిసి రోడ్ ను మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... రాయచోటి నియోజకవర్గం గతంలో ఎటువంటి అభివృద్ధికి నోచుకోక ఎంతో వెనుకబడి ఉందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నియోజకవర్గంలో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ కాలువలు, వీధిలైట్లు ఏర్పాటు చేసి ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కాంట్రాక్టర్లు సిమెంట్ రోడ్ల నిర్మాణాలను నాణ్యతగా చేపట్టాలని ఎక్కడైనా నాణ్యత లోపం ఉన్నట్లయితే సహించేది లేదన్నారు.




# ఈనెల 12న జరుగనున్న ఎర్రబాలెం శ్రీ హరి హర బాల నాగేంద్ర స్వామి తిరునాళ్ళ

జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 10, వెల్దుర్తి.

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని యర్రబాలెం గ్రామంలో గల శ్రీ హరి హర బాల నాగేంద్ర స్వామి తిరునాళ్ళ మహోత్సవం ఈ నెల 12వ తేదీ అనగా బుధవారం కిలారు లక్ష్మయ్య (లేటు), వెంకట కోటమ్మ దివ్యాశీస్సులతో జరుగనుందని ఆలయ నిర్వహకులు తెలియజేశారు. ఈ తిరునాళ్ళ మహోత్సవం రోజున పలు సాంస్కృతిక కార్యక్రమాలు, కోలాటం, గుంటూరు వారిచే సినీ మ్యూజికల్ నైట్, భక్త చింతామణి, గయోపాఖ్యానం లాంటి పౌరాణిక డ్రామాలు కలవు. అలాగే మధ్యాహ్నం 12గం.ల నుండి ఆలయ సన్నిధిలో రాత్రి 10 గంటల వరకు అన్నదాన కార్యక్రమం కలదు. కావున భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామి వార్ల కృపకు పాత్రులు కాగలరని కోరుతున్నారు.



# ఘనంగా కాట్రు బాలు జన్మదిన వేడుకలు

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా చింతలపూడి ఫిబ్రవరి 10ఏలూరు జిల్లా యాదవ యువ సమితి అధ్యక్షులులి కాట్రు బాలు యాదవ్ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి ఈ కార్యక్రమానికి టిడిపి సాధికార సమితి జిల్లా కన్వీనర్ కొప్పేర్ల నాగరాజు నియోజకవర్గ లో కేష్ యువజన ఫౌండేషన్ కార్యదర్శి చక్రపు.మారేశ్వరరావు, ప్రగడవరం టిడిపి నాయకులు మానికల శ్రీను, పాల వెంకటరామిరెడ్డి, ఆమంచి నాగేశ్వరరావు గోపి యాదవ్, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు







# పామిడి "ప్రభుత్వ ఆసుపత్రి" అభివృద్దే మాలక్ష్యం

## -కమిటీ సభ్యుడు చిలకల రాజగోపాల్, పి.లక్ష్మీదేవి..

జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 10 ( పామిడి )

ప్రభుత్వ అస్పత్రిని అభివృద్ధి పథం లోకి తీసుకెళ్ళుచున్న అభివృద్ధి కమిటీ సభ్యులు, ప్రమాణ స్వీకారం చేసిన రోజు కమిటీ సభ్యుడు చిలకల రాజగోపాల్, ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కి ఇచ్చిన మాట మేరకు ఎన్ డి ఏ ప్రభుత్వ%శీ% లో అభివృద్ధి పథం లో దూసుకెళ్లేలా అస్పత్రి ఆవరణలో లక్ష పైన చేసే వినాయకుని గుడి కి దాత నక్కా తిరుమలేసు సహకారం తో భూమి పూజ కార్యక్రమం చేశారు. అలాగే త్రాగు నీరు కోసం ఏనభై వేలు వెచ్చించి దాత కమిటీ సభ్యుడు రాజగోపాల్ మరియు గౌస్ మొద్దీన్ జ్ఞాపకార్థం వారి కుమారుడు బేల్దారి షేక్షావలి సహకారం తో ట్యాంక్ ను ఏర్పాటు చేసి వాటి శంకుస్థాపన అస్పత్రి సంచాలకులు డాక్టర్ శివ కార్తీక్ రెడ్డి, హెడ్ నర్స్ శివకుమారి, డాక్టర్ కమలాకర్ తో రిబ్బన్ కటింగ్ చేసి నీటిని ఉపయోగం లోకి తెచ్చారు. వారికి అస్పత్రి వైద్య సిబ్బంది, కమిటీ సభ్యులు రాజగోపాల్, పూజారి లక్ష్మీదేవి జ్ఞాపిక, శాలువా తో సత్కారం చేశారు.చిలకల రాజ గోపాల్ మాట్లాడుతూ,దాతల సహకారం తో మరింత అభివృద్ధి కమిటీ సభ్యులు, చెర్మన్ సహకారం తో చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమం లో కమిటీ సభ్యురాలు పూజారి లక్ష్మీదేవి, బిజెపి మండల అధ్యక్షుడు అంజి నాయక్, లీలా మనోహర్, గోవర్ధన్, కుమార్, వెంకట రాముడు, అస్పత్రి సిబ్బంది హాజరయ్యారు.

# పీ జి ఆర్ ఎస్ కార్యక్రమంలో ప్రజల నుంచి 458 అర్జీలు స్వీకరించాం

## జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

మడకశిర,జన సముద్రం న్యూస్,ఫిబ్రవరి 10 : ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చే అర్జీల పరిష్కారానికి మానవతా దృక్పధంతో వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ అధికారులను ఆదేశించారు.సోమవారం మడకశిర ఎమ్మార్వో కార్యాలయంలో వ్యవసాయ గోడౌన్ నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం,పిజిఆర్ఎస్) కార్యక్రమం లో పాల్గొన్నారు.ప్రజల నుండి జిల్లా కలెక్టర్ 458వినతులు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, స్థానిక ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ తిప్పయ్య స్వామి,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ రెడ్డి,ఆర్డీవో ఆనంద్,మడకశిర ఎమ్మార్వో కరుణాకర్,డిపిఓ సమత, జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను నిర్దిష్ట గడువులోగా పరిశీలించి పరిష్కరించేందుకు ఆయా శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.నియోజకవర్గ స్థాయిలో రెవెన్యూ అంశాలకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు వ్యక్తిగత శ్రద్ధ పెట్టాలన్నారు.పదే పదే రీఓపెన్ అవుతున్న వాటిని ప్రత్యేకంగా పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం పత్రిక సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యలు మరింత వేగవంతం చేసే ఉద్దేశ్యంతో ప్రజా సమస్యలను సత్వరం పరిష్కరించే లక్ష్యంతో రాష్ట్రప్రభుత్వం అత్యంత ప్రతిష్టా త్మకంగా ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని తెలిపారు. మారుమూల ప్రాంతమైన మడకశిర నియోజకవర్గంలో పిజిఆర్ఎస్ కార్యక్రమం ఈరోజు చేపట్టడం జరిగిందని తెలిపారు.వచ్చిన విన తలను ఆన్లైన్లో నమోదు ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని తెలిపారు.పిటిషనర్లు ఇచ్చిన వినతి ఏ దశలో ఉన్నదో సెల్ ఫోన్ కి మెసేజ్ పంపడం జరుగుతుందని తెలిపారు.అర్జీల పరిష్కార ప్రక్రియ పెండింగ్ లేకుండా అధికారులు చూడాలని సంబంధిత అధికారులకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేశామని స్పష్టం చేశారు.ప్రతి సమస్యకు నాణ్యతతో కూడిన విధంగా అర్జీదారులు సంతృప్తే ధ్యేయంగా పరిష్కరిస్తూ పీజీఆర్ఎస్ నిర్వహణ తీరు పట్ల ప్రజలకు నమ్మకాన్ని పెంపొందించాలని సూచించారు.సమస్యల పరిష్కారం కొరకు క్షేత్ర స్థాయి అధికారులతో నిరంతర సమ న్వయం అవసరమన్నారు. అర్జీ అందిన వెంటనే క్షుణంగా పరిశీలించి,సంబంధిత అధికారులు,సిబ్బందితో సమన్వయం చేసుకొంటూ నాణ్యత తో పరిష్కరించాలని సూచించడం జరిగిందని తెలిపారు.ఈరోజు ఎస్పీడీసీఎల్,డిపిఓ,హౌసింగ్, ఎన్టీఆర్ సామాజిక భద్రత పెన్షన్ అధిక సంఖ్యలో వినతుల స్వీకరించడం జరిగింది.జిల్లా కాల్ సెంటర్ నుంచి,డివిజన్ కాల్ సెంటర్ నుంచి పిటిషనర్ కి ఫోన్ ద్వారా మీ సమస్యను పరిష్కరించడానికి చర్యలు చేపడతాము,లేదా తిరస్కరించడానికి కారణాలు తెలుపుతూ తెలియజేయడం జరుగుతుందని తెలిపారు.మడకశిర నియోజకవర్గంలో గత ఆగస్టు మాసంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటన సందర్భంగా నియోజకవర్గంలో అభివృద్ధికి పలు హామీలు ఇవ్వడం జరిగిందని.ఆ హామీల అమలులో భాగంగా ఏపీ ఐ ఐ సి వారి ఆధ్వర్యంలో విస్తృతంగా నియోజకవర్గంలో పలు పారిశ్రామిక వాడలు రానున్నాయి.ఆర్ అనంతపురం మరియు ఆగలి మండలాల నందు మేఘ పార్కులు ఏర్పాటు చేయడానికి




ప్రభుత్వం ప్రత్యేక జీవో జారీ చేసింది తెలిపారు నియోజకవర్గంలో ప్రభుత్వ భూమి ఎక్కడెక్కడ ఉన్నదో నివేదికలు సిద్ధం చేయుచున్నామని తెలిపారు.పీ జి ఆర్ ఎస్ కార్యక్రమంలో వచ్చిన వినతులు1. గుడిబండ మండలం నాచేపల్లి గ్రామానికి చెందిన ఎం శివాచారి అను నేను 2003 సంవత్సరంలో ఇంటి స్థలం ప్రభుత్వం వారు కేటాయించారు.ప్రస్తుతం నా భూమిని మరొక ఆక్రమించి భూ నాదిని తొలగించారు.మాకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ కు వినతలు అందజేశారు.2. మడకశిర పట్టణంలో, హరిజన వీధిలో నివసించుచున్న హరిజన రామచంద్ర ని నేను నాకు జీవనాధారం కొరకు భూమికోసం దరఖాస్తు ను సమర్పించారు.3. మడకశిర మండలం,ఒడ్రే పాలెం నివసించే పార్వతమ్మ అని నేను పట్టాదారు పాసు పుస్తకం, మరియు వన్ బి నమోదు కొరకు మా నాన్నకు చెందినటువంటి భూమిని మా చిన్నన్న మరి మా పెద్దనాన్న కొడుకు ఎక్కించుకోవడం జరిగినది.వారి యొక్క ఖాతాలను తొలగించి మాకు పట్టాదార్ పాస్పోర్ట్ కాలు మంజూరు చేయవలసిందిగా జిల్లా కలెక్టర్ కు వినతుల అందజేశారు.ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జిఎం నాగరాజు,పట్టు పరిశ్రమ శాఖ జేడీ పద్మావతి,ఏపీఎంఐపీ పీడీ సుదర్శన్,సిపిఓ విజయ్ కుమార్,హౌసింగ్ పీడీ వెంకట రమణారెడ్డి,ల్యాండ్ సర్వే ఏ డి విజయశాంతి భాయ్,ఉమ్మడి జిల్లా డిప్యూటీ సీఈవో వెంకట సుబ్బయ్య,ఎల్ డి ఎమ్ రమణ కుమార్, ఉద్యానవన శాఖ చంద్రశేఖర్,మత్స్యశాఖ చంద్రశేఖర్ రెడ్డి,డీసీ హెచ్ ఓ తిపేంద్ర నాయక్,గిరిజన సంక్షేమ అధికారి మోహన్ రావు,సాంఘిక సంక్షేమ శాఖ ప్రతినిధి,శివరంగ ప్రసాద్,హ్యాండ్లూమ్స్ మరియు టెక్స్టైల్స్ శాఖ అధికారి రామకృష్ణ, ఆర్డబ్ల్యూఎస్ ఎస్సి ఈ మల్లికార్జునయ్య,జిల్లా క్రీడల శాఖ అధికారి ఉదయ్ కుమార్, జెడ్ ఎమ్ సహాని సోని,గ్రామ వార్డు సచివాలయం నోడల్ ఆఫీసర్,సుధాకర్ రెడ్డి,డి ఎం అండ్ హెచ్ ఓ,ఫిరోజ్ బేగం,ఐ సి డి ఎస్ పీడీ వరలక్ష్మి,స్కిల్ డెవలప్మెంట్ అధికారి హరి కిరణ్,ఎస్ సి పి ఆర్ మురళి, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి సహదేవ,ఆర్ అండ్ బి ఎస్ సి ఈ సంజీవయ్య,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రగడవరం గ్రామ కమిటీ భరోసా,

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా చింతలపూడి ఫిబ్రవరి 10

టీడీపీ నాయకులు మానేపల్లి రాజారావు అల్లుడు పిల్లి రామకృష్ణ పెద్ద కార్యం లో పాల్గొన్న ప్రగడవరం టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు తాళ్లూరి చంద్రశేఖర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ రాజారెడ్డి,సుధీర్ రెడ్డి, కొమ్ము తిరుపతి రావు,మహాలక్ష్మడు,ఇటీవల అనారోగ్యంతో రాజారావు అల్లుడు మృతిచెందేరు. ఈ సందర్భంగా పిల్లి రామకృష్ణ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాజారావు ని పరామర్శించి,అధైర్య పడవద్దు అని, ఎప్పుడు అండగా ఉంటామని హామీ

# ఫిబ్రవరి 12 న రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు మోటివేషన్ క్లాసులు.

**ముఖ్య అతిథిగా హాజరుకానున్న రామకృష్ణ మిషన్ విజయవాడ సెక్రటరీ స్వామి సితి కటానంద జి మహారాజు .**



జన సముద్రం న్యూస్ మాచర్ల, ఫిబ్రవరి 10. మాచర్ల పట్టణంలో శ్రీ రామకృష్ణ సేవా సమితి మాచర్ల వారి ఆధ్వర్యంలో (12.02.25 ) బుధవారం ఉదయం 10 గంటలకు మాచర్ల న్యూటన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థిని ,విద్యార్థులకు నైతిక, ఆధ్యాత్మిక విలువలపై మోటివేషన్ క్లాసులు నిర్వహిస్తున్నట్లు శ్రీ రామకృష్ణ సేవాసమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి తెలిపారు .ఈ మోటివేషన్ క్లాసులకు ముఖ్య అతిథిగా విజయవాడ రామకృష్ణ మిషన్ సెక్రటరీ స్వామి సితి కంటానందజి మహారాజ్ వస్తున్నట్లు గోవిందరెడ్డి తెలిపారు. విద్యార్థినీ, విద్యార్థులకు విద్యార్థి దశ నుంచి నైతిక ,ఆధ్యాత్మిక విలువలు పెంపొందించేందుకు ఈ క్లాసులు ప్రతి స్కూలు, ప్రతి కాలేజీలో నిర్వహిస్తున్నట్లు గోవింద రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జి. జగదీశ్వర్ రెడ్డి, ప్రిన్సిపాల్ న్యూటన్స్ ఇంజనీరింగ్ కళాశాల, మరియు సిహెచ్ రఘునాధ బాబు అసిస్టెంట్ ప్రొఫెసర్ ఈసీఈ డిపార్ట్మెంట్, మరియు శ్రీ రామకృష్ణ సేవా సమితి సభ్యులు హాజరవుతున్నట్లు ఈ సందర్భంగా గోవింద రెడ్డి తెలియజేశారు తెలియజేశారు.




# పుట్టినరోజు వేడుకలకు హాజరై ఆశీర్వదించిన మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి మరియు కంటారెడ్డి తిరుపతిరెడ్డి

జనసముద్రం న్యూస్ చిన్న శంకరంపేట మండలం ఫిబ్రవరి 10 మెదక్ జిల్లా:

నేడు చిన్న శంకరంపేట రాదే శ్యాం ఫంక్షన్ హాల్ లో జంగారాయి మాజీ సర్పంచ్ ఆవుల రవీందర్ రెడ్డి మనుమడీ మొదటి పుట్టినరోజు వేడుకకు హాజరై ఆశీర్వదించిన మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి జిల్లా ఇంచార్జ్ కంటా రెడ్డి తిరుపతిరెడ్డి మరియు మాజీ జడ్పిటిసి పట్లొరి మాధవి రాజు రెడ్డి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాగారెడ్డి మండల బిఆర్ఎస్ ముఖ్య నాయకులు ఆర్ సంజీవరెడ్డి లక్ష్మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ జన్మదిన వేడుకలు:

జన సముద్రం న్యూస్ జైపూర్ ఫిబ్రవరి 10: పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ జన్మదిన వేడుకలు జైపూర్ మండల కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసిఘనంగా నిర్వహించారు, కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్లా విశ్వంభర్ రెడ్డి మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ నిండు నూరేళ్లు జీవించాలని ప్రజా జీవితంలో వారు ఇంకా ఉన్నత స్థానానికి వెళ్లాలని కోరుకుంటున్నట్టు తెలిపారు, ఈ కార్యక్రమంలో జైపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, గూడెల్లి శ్రీనివాస్ రెడ్డి, నామాల తిరుపతి, జైపాల్ గౌడ్, మూదంరమేష్,జక్కుల వెంకటేశం, అరిగేలా శ్రీనివాస్ గౌడ్, అంబల్ల సంపత్ రెడ్డి పాల్గొన్నారు



# అయూబ్ ఖాన్ కి నివాళులర్పించిన ఘట్కేసర్ కాంగ్రెస్ నాయకులు

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఫిబ్రవరి.10) జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ వాస్తవ్యులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు,గాంధీ భవన్ చీఫ్ ఆర్గనైజర్ అయూబ్ ఖాన్ పరమ పదించడం జరిగింది.కావున వారి పార్థివ దేహానికి నివాళులర్పించి,ఆత్మకు శాంతి కలగాలని అదేవిదంగా కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన ఘట్కేసర్ మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్,కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలు యాదవ్,ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ, ఉపాధ్య క్షుడు నాగరాజు, డీసీసీ కార్యదర్శి ఆంజనేయులు,మైనార్టీ అధ్యక్షులు ఫరూక్,నాయకులు ఖయ్యూం, నర్సింగ్ రావు,రెహమాన్,ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# జక్కి నగేష్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే ఫైళ్ల శేఖర్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి.10) జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల పరిధిలో రాఘవపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం.బిఆర్ఎస్వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్ జన్మదిన సందర్భంగా భువనగిరి మాజీ ఎమ్మెల్యే ఫైళ్ల శేఖర్ రెడ్డి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయ కులు బొక్క జైపాల్ రెడ్డి,మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాస్,ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్,కొలను దేవేందర్ రెడ్డి,మంచాల రవికుమార్, చింతల సుదర్శన్ రెడ్డి,గూద శ్రీశైలం,సోమరం శంకర్,పిట్టల అశోక్,గోరుకంటి బాలచందర్, కొంత భాస్కర్ గౌడ్,ఎర్ర శేఖర్ రెడ్డి,శెట్టి నరేష్ యాదవ్,మట్ట గోపి గౌడ్,సోమ రమేష్, గుంటుపల్లి లక్ష్మీనారాయణ,బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ లో వ్యవసాయ విద్య ఆరోగ్య సంక్షేమ రంగాలకు నిధులు పెంచాలి

యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి.10)జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల కేంద్రం నుండి సోమవారం కేంద్ర బడ్జెట్ నిరసిస్తూ ఇందిరాపార్క్ బయలుదేరిన నాయకత్వం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం పార్టీ మండల కార్యదర్శిగాడి శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ ని వ్యతిరేకిస్తూ తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు.కేంద్ర బడ్జెట్ లో వ్యవసాయ రంగంతో పాటు విద్య,ఆరోగ్య సంక్షేమ రంగాలకు నిధులు కేటాయింపులు పెంచాలని అన్నారు.కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశ పెట్టిన బడ్జెట్ రైతాంగ సమస్యలు పరిష్కారం కోసం ఎలాంటి అలోచన చేయలేదన్నారు.స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు గిట్టుబాటు ధరల చట్టబద్ధత,దేశవ్యాప్త రైతు రుణమాఫీ కోసం గత ఐదు సంవత్సరాలుగా రైతులు అనేక రూపాల్లో ఉద్యమం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం స్పందించడం లేదని అన్నారు.మరో వైపు ఎరువులు సబ్సిడీ,పంట భీమా పథకాల కుకోతపెట్టి కార్పొరేట్ సంస్థలకు రాయితీలు ప్రోత్సాహకాలు అందించేందుకు బడ్జెట్లో సానుకూల దృక్పథం కనిపిస్తుంది అన్నారు.గ్రామీణ ఉపాధి హామీ పథకం కు నిధులు పెంచాలని డిమాండ్ చేశారు విద్య ఆరోగ్య రంగాలకు 10 శాతం నిధులు కేటాయింపులు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిఐటియు క్లస్టర్ నాయకులు కందాడి దేవేందర్ రెడ్డి,గ్రామపంచాయతీ వర్కర్ యూనియన్ రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ,కెవిపిఎస్ మండల కార్యదర్శి మంద కిరణ్,రైతు సంఘం మండల నాయకులు రేసు రామచంద్రారెడ్డి,నాయకులు మేకల



బాబు,డివైఎఫ్ఐ మండల నాయకులు మాదారం శివ,పొట్టశోభ,పొట్ట లక్ష్మీనరసమ్మ,పాశం బాలయ్య,పొట్ట బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# నూకల రామచంద్రారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహబూబాబాద్ నందు షీ టీం అవగాహన కార్యక్రమం






మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 10

మహబూబాబాద్ టౌన్ పరిధిమహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ఆదేశానుసారంగా మహబూబాబాద్ టౌన్ పిఎస్ పరిధిలోని నూకల రామచంద్ర రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహబూబాబాద్ నందు షీ టీం, భరోసా, మరియు యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, సైబర్ నేరాలపై కళాశాల మహిళా సాధికారిక విభాగం మరియు ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 తరపునఅవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో షీ టీం ఎస్సై సునంద మాట్లాడుతూ బాలికల భద్రత షీ టీం లక్ష్యం అని తెలిపారు. కళాశాలలో కానీ, బయట కానీ, ఎక్కడైనా ఆకతాయిలు బాలికలను భయాందోళనలకు గురిచేసిన, వేధించి ఇబ్బంది కలిగించిన, లేదా ఇబ్బందికరంగా మాట్లాడిన, తమకు ఫిర్యాదు చేయాలని, విద్యార్థినిలు చిన్న విషయాలకు ఆవేదనలకు గురికాకూడదని, మంచి ఆలోచనలతో చదువుకోవాలని సూచించారు.మహిళలపై కానీ, విద్యార్థినిలపై కానీ వేధింపులు జరిగినట్లయితే మా షీ టీం వాట్సాప్ నెంబర్ 8712656935 నాకు సమాచారం అందించాలని తెలిపినారు.మొబైల్ ఫోన్లో నూతన పరిచయాల వలన చాలామంది మోసపోతున్నారని, తెలియని వ్యక్తుల నుండి వీడియో కాల్స్ ద్వారా ఇరకాటంలో పడుతున్నారని, చదువుకునే విద్యార్థినిలు ఇంస్టాగ్రామ్ ద్వారా చాటింగ్ చేస్తూ తమ విలువైన సమయాన్ని వృధా చేసుకుంటున్నారని హెచ్చరించారు.మహిళలు విద్యార్థినిలు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఇలాంటి బెదిరింపులకు భయపడవద్దని అవగాహన కల్పించారు.ప్రయాణాలలో మహిళలు మరియు విద్యార్థినిలు అందరూ తప్పనిసరిగా(T-SAFE) ట్రావెల్ షేఫ్ యాప్ ని ఉపయోగించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని, ఇట్టి యాప్ ని ఉపయోగించడం వలన ప్రయాణం సురక్షితంగా ఉంటుందని, ప్రయాణంలో పోలీసు సహాయం తప్పక ఉంటుందని వివరించారు.సమాజంలో మహిళలు మరియు బాలికలు తెలిసిన వారితోనే ఎక్కువ వేధింపులకు గురవుతున్నారని, అలాంటప్పుడు జాగ్రత్త పడాలి తప్ప అధైర్య పడవద్దు అని, వేధింపులకు పాల్పడిన వారి వివరాలతో షీ టీం ని సంప్రదించి ఫిర్యాదు చేస్తే అట్టి వారి ఆట కట్టించి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఫిర్యాది వివరాలు గోప్యంగా ఉంచబడతాయని సూచించారు.తమ వ్యక్తిగత సమాచారం గానీ కుటుంబ సభ్యుల సమాచారం గానీ, సామాజిక మాధ్యమాలలో పెట్టకూడదని, వ్యక్తిగత ఫోటోలు డిపిలు పెట్టుకోవద్దు అని చెప్పారు.తమ వ్యక్తిగత సమాచారం బ్యాంకు వివరములు ఏటీఎం పిన్ నెంబర్లు సోషల్ మీడియాలో బహిర్గతం చేయవద్దని సూచించారు మొబైల్ యాప్ లలో వచ్చినటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చేసి సైబర్ నేరాల బారిన పడకూడదని సూచించారు. ఒకవేళ సైబర్ నేరాల బారిన పడిన అధైర్య పడకుండా వెంటనే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్1930 ఫిర్యాదు చేయాలని సూచించారు.విద్యార్థినిలపై ఆకతాయిలో ఇబ్బందులకు గురి చేసిన అసాంఘిక చర్యలకు పాల్పడితే పోలీసు వ్యవస్థ చూస్తూ ఊరుకోదని అట్టి వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.ముఖ్యంగా మైనర్లు డ్రైవింగ్ చేయకూడదని, రోడ్ సేఫ్టీ, ట్రాఫిక్ రూల్స్ గురించి వివరించారు.ప్రయాణాలలో ఎలాంటి మద్యం కానీ మత్తు పదార్థాలు సేవించి వాహనాలు నడిపిన అల్లర్లకు పాల్పడిన లేదా మహిళలను లేదా బాలికలను గాని మద్యం మత్తులో ఇబ్బందులకు గురిచేసిన చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని సూచించారు.అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 సేవలను వినియోగించుకోవాలని సూచించారు.యాంటీ వుమెన్ ట్రాఫికింగ్ గురించి ఉమెన్ పీసీ సుప్రజ వివరించారు.భరోసా విధులు, మరియు పనితీరు ఫోక్సో చట్టాల గురించి మరియు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ ల గురించి భరోసా సెంట్రల్ కోఆర్డినేటర్ జ్యోత్స్న మేడం వివరించారు.షీ టీం సిబ్బంది అరుణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ విద్యార్థి దశలో చదువు చాలా ముఖ్యమని ,చదువుకునే సమయంలో చెడు ఆలోచనలకు తావివ్వకూడదని గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఎలాంటి వివరాలు తెలుపవద్దని, ప్రతి విద్యార్థిని విద్యార్థులు ధైర్యంగా ఉండాలని బాలికలను వేధింపులకు గురి చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని వివరించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ శ్రీనివాసులు, ఐక్యూ ఏసి కోఆర్డినేటర్ జూపూడి అనిల్ కుమార్,అధ్యాపకులు డాక్టర్ వి సాంబశివరావు, బి శ్రీనివాస్,డి రాజశేఖర్, డాక్టర్ బి హాతిరామ్, డాక్టర్ ఖాసీంషా, యం.సుమన్, డాక్టర్ పి యుగేందర్, యం వీరు, డాక్టర్ కే సుమలత, డాక్టర్ పి , ప్రభావతి దేవి, వి నాగరాజు, ఓ ఉదయ్ కుమార్, యన్ నరేష్, సంతోష్ మరియు 200 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# ఘనంగా జరిగిన ఉమామురళీ నాయక్ జన్మదిన వేడుకలు,

**జ్ఞాపికను అందజేసి శుభాకాంక్షలు తెలిపినశంతన్ రామరాజు దంపతులు**

**ఈ సంవత్సరాంతానికి ఎమ్మెల్యే మురళీ నాయక్ మంత్రికావడం ఖాయం.**

**తరలివచ్చిన అభిమానులు, ప్రజాప్రతినిధులు,**

**కోలాహలంగా మారిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం.**

**శంతన్ రామరాజు,**

**కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,**

జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి.



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 10మహబూబబాద్జిఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోమహబూబాబాద్ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ భూక్య మురళీ నాయక్ జన్మదిన వేడుకలను అభిమానులు ఘనంగా నిర్వహించారు. కేక్ కటింగ్ లు, శాలువాలతో పాటు బాణసంచా కాల్చి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఉదయం నుండే బారులుతీరిన కార్యకర్తలు, ప్రజాప్రతినిధులతో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం కోలాహలంగా మారిపోయింది. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, రాష్ట్ర బీసీ నాయకులు అయిన శంతన్ రామరాజు సతీమణి మేనకతో కలిసి ఈవేడుకల్లో పాల్గొన్నారు. ఎమ్మెల్యే మురళీ నాయక్, ఉమ దంపతులకు జ్ఞాపికను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా శంతన్ రామరాజు మాట్లాడుతూ ఉమామురళీ నాయక్ మున్సిపల్ చైర్పర్సన్ గా ఉన్న సమయంలో జరిగిన అభివృద్ధిని కొనియాడారు. ఒక ప్రజాప్రతినిధిగా తన హయాంలో పారదర్శక పాలనను అందించడమే కాకుండా మానుకోట అభివృద్ధిలో ముఖ్యభూమిక పోషించిందన్నారు. ఎందరో అభిమానులను, ఆత్మీయులను సంపాదించుకుందని గుర్తుచేశారు. జీవితంలో ఎన్ని సవాళ్లు ఎదురైనా మొక్కవోని ధైర్యంతో ముందడుగు వేసిన మానుకోట ఉక్కుమహిళ ఉమామురళీ నాయక్ అని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని పదవులతో మానుకోట ప్రజలకు సేవాలందించాలని ఆకాంక్షించారు. మానుకోట ప్రజల అభిమానం, అధిష్టానం ఆశీర్వాదంతో ఎమ్మెల్యే మురళీ నాయక్ రానున్న రోజుల్లో మంత్రిగా బాధ్యతలు స్వీకరించడం తథ్యమని ఆకాంక్షించారు. వచ్చే నాలుగేళ్లు మానుకోటకు స్వర్ణయుగమని అన్నారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కమ్మగాని కృష్ణమూర్తి, సిరిపురం వీరన్న, సోమారపు వీరస్వామి, నారాయణ్ సింగ్, గోనె శ్యామ్, మహ్మద్ అసిఫ్, నల్ల ఆవేత్ కుమార్, కొండి సాయికిరణ్ నేతతో పాటు నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు, మండలాల నుండి వచ్చిన కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ పట్టణంలోని ఈద్గా బజార్, భవాని నగర్

# తండాకు చెందిన ఇండ్లవాసులు ఈరోజు మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి10

మహబూబాబాద్ పట్టణ పరిధిలో ఈద్గా బజార్ భవాని నగర్ తండా కు ఆనుకుని ఉన్న పట్టా భూమి సర్వే నంబర్ 669 ముస్లింలకు చెందిన స్థలం. ఈ స్థలం నిజాం చెరువు పక్కనే ఉండటంతోఈ స్థలంలో కొంతకాలంగా మహబూబాద్ కు చెందిన కొందరు చనిపోయిన వారిని అక్కడ దహనం చేస్తున్నారు. దహనం చేసే సమయంలో వస్తున్న దుర్వాసన, పొగ వల్ల మా కుటుంబాలు ఇబ్బందులు పడుతూ, అనారోగ్యానికి గురవుతున్నారని, ఇట్టి దహన కార్యాక్రమాలను నిలిపివేయాలని మున్సిపల్ కమిషనర్ ని కోరడం జరిగింది.కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ అందుబాటు లేకుంటే,మునిసిపల్ మేనేజర్ కి వినతిపత్రం అంద చేయడం జరిగింది.ఈ మధ్యకాలంలో కొత్తగా స్మశానవాటికలు నిర్మాణం జరిగాయి. ఇప్పుడుమహబూబాబాద్ లో దాదాపు 5,6 "స్మశానవాటికలు" ఉన్నప్పటికీ, కొందరు ఇక్కడే శవదహనాలు చేస్తూ,మమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నార వారు తెలిపారు.ఈ భూమి పక్కన పట్టా భూముల్లో కొందరు పేద, మధ్యతరగతి వారు ఇళ్ల జాగాలు కొని ఉన్నారు.ఈ స్మశానం వలన వాళ్ళు ఇల్లు కట్టుకోలేక నానా రకాలుగా ఇబ్బందులు పడుతున్నారు.ఈ విషయమై తమరు జోక్యం చేసుకొని అక్కడ శవదహనాలు జరగకుండా చర్యలు తీసుకొని, దానివల్లఇబ్బంది పడుతున్న మమ్మల్ని అనారోగ్యాలనుండి రక్షించాలని పిల్లవాసులు కమిషన్ గారికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అహ్మద్ ఖాన్, నజీర్,గులాం మక్బూల్ , ఫిరోజ్ ఖాన్, అజీమ్, అజీజ్, బాబూలాల్, ఆమెనా, హుసేన్ బీ, రఫియా,రహిమ, సఫియా, ఇమాంబి



తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రగట్టు తండా బానోతునాగేశ్వరావు కనపడటం లేదు



జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 11 హుజూర్నగర్ నియోజకవర్గ అలవాల రవి . హుజూర్నగర్ నియోజకవర్గం మేళ్లచెరువు మండలంలోని ఎర్రగట్టు తండా బానోతు నాగేశ్వరరావు మతిస్థిమితం కోల్పోయి వెళ్లిపోయినాడు దయచేసి అతడు కనబడితే మాకు ఈ నెంబర్లకు ఫోన్ చేసి మాకు తెలియజేయగలరు అట్లా తెలియజేసిన వారికి పదివేల రూపాయల బహుమతి ఇవ్వబడును ఎందుకనగా చాలా బంధువులు ఆందోళన చెందుతున్నారు ఇట్టి విషయాన్ని గుర్తించి మాకు తెలియజేయవలసిందిగా ప్రార్థించుచున్నాను ఇతని వయసు 50 సంవత్సరాలు వైట్ షర్టు తెల్ల పంచ కళ్ళజోడు ఎప్పుడు పెట్టుకుంటాడు బానోతు నాగేశ్వరరావు కనపడితే ఈ నెంబర్ కు ఫోన్ చేయగలరు 9398 28 1116

# సర్వేల పేరుతో ప్రజలను అయోమయానికి

# గురిచేస్తున్న భారత రాష్ట్ర సమితి సోషల్ మీడియా

## -యూత్ కాంగ్రెస్ భువనగిరి అసెంబ్లీ అధ్యక్షులు బద్దం వాసుదేవ రెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి.10)జనసముద్రం న్యూస్ భువనగిరి నియోజకవర్గంలో గత పది సంవత్సరాలలో జరిగిన అభివృద్ధి,సంవత్సర కాలంలో జరిగిన అభివృద్ధిపై భారత రాష్ట్ర సమితి నాయకులు చర్చకు సిద్ధమా.భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యేగా కుంభం అనిల్ కుమార్ రెడ్డి గెలుపొందిన తరువాత నియోజకవర్గంలోని ప్రధాన సాగునీటి కాలువైన బునాది గాని కాలువ,ధర్మారెడ్డి పల్లి కాలువ, పిలాయి పల్లి కాలువలకు దాదాపు 500 కోట్లు నిధులు తీసుకురావడం జరిగిందని యూత్ కాంగ్రెస్ భువనగిరి అసెంబ్లీ అధ్యక్షులు బద్దం వాసుదేవ రెడ్డి అన్నారు.మహిళలకు ఉచిత బస్సుప్రయాణం,సబ్సిడీ గ్యాస్ సిలిండర్,200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్,రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇల్లు ఇప్పించేందుకు అహర్నిశలు కృషి చేస్తున్న వ్యక్తి అనిల్ కుమార్ రెడ్డి.గత ప్రభుత్వంలో అధికారంలో ఉన్న శేఖర్ రెడ్డి ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు అయిన,కొత్త రేషన్ కార్డు అయిన,సాగు నీటి కాలువల కోసం నిధులు తేగలిగినాడ,నియోజకవర్గంలో అనిల్ కుమార్ రెడ్డికి వస్తున్న ఆదరణ చూసి భారత రాష్ట్ర సమితి సోషల్ మీడియా సర్వేల పేరుతో ప్రజలను అయోమయంలో పడేస్తుంది.ఇప్పటికైనా చిల్లర పనులు మానుకొని జరుగుతున్న అభివృద్ధిని అడ్డుకోవద్దని ప్రజలను అయోమయానికి గురి చేయవద్దని తెలిపారు.




# శ్రీ రామకృష్ణ విద్యాలయంలో స్వపరిపాలన దినోత్సవం

యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి.10)

జనసముద్రం న్యూస్ ఆలేరు టౌన్:-ఈ ప్రపంచంలో ఉపాధ్యాయ వృత్తిని మించిన పవిత్రమైన వృత్తి ఇంకొకటి లేదని శ్రీ రామకృష్ణ విద్యాలయ ప్రధానాచార్య బండిరాజుల శంకర్ అన్నారు.సోమవారం రోజున పాఠశాలలో 'స్వపరిపాలన దినోత్సవం' ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ తల్లిదండ్రుల తరువాత ఆ పిల్లల క్షేమాన్ని,ఉజ్వల భవిష్యత్తును కోరుకునేది విద్యాబుద్ధులను నేర్పే గురువు మాత్రమే.అందుకే గురువుకు అంతటి ఉత్కృష్టమైన స్థానాన్ని ఇవ్వడం జరిగిందని అన్నారు.ఈ ఉత్సవంలో వివిధ పదవులు చేపట్టిన విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా విద్యాశాఖ మంత్రిగా చరణ్ నాయక్,ఎం.పిగా అన్వార్,ఎం.ఎల్.ఏగా అఖిల్ యాదవ్,డిఇఓగా ఓ.అక్షయ,డిప్యూటి ఈఓగా సాత్విక్,ఎంఇఓగా భవాని,ప్రిన్సిపాల్ గా లోకేశ్,వైస్ ప్రిన్సిపాల్ గా మహేశ్వరి,కలెక్టర్ గా రాంచరణ్,డాక్టర్లుగా వర్షిత,శాలిని,ఉపాధ్యాయులుగా సాయిప్రసన్న,బి.అక్షయ,ప్రణీత్ కుమార్, జి.అక్షయ ,ఐశ్వర్య చౌదరి,నవ్య తదితరులు తమ బాధ్యతలను చక్కగా నిర్వర్తించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ తరిగొప్పుల రమేశ్,ఆచార్యులు జూకంటి సిద్ధులు, నారగోని భీమేశ్,బొడ్డు రమేశ్,గుగ్గిళ్ళ జయమ్మ,మాడిశెట్టి వాణిశ్రీ,కడారి పరమేశ్వరి, కాయితి అన్నపూర్ణ,అంబాల ప్రసన్నలక్ష్మి,అప్పాల స్వరూప,మైలబోయిన పావని,ఆత్మకూరి దీపిక, యెనగందుల కవిత,యానాల సరస్వతి,వంగపల్లి శ్వేత,పిడిశెట్టి భవాని, ఎం. కృష్ణమూర్తి, వేముల భవాని,హేమలత,మౌనిక పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి

# ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల



యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి.10)

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం గొల్లగూడెం గ్రామంలో శ్రీ లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు సందర్భంగా స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎరుకల సుధాకర్ గౌడ్,మాజీ మండల రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి,మాజీ సర్పంచ్ గుండెబోయిన రమేష్ యాదవ్,స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# సేవాలాల్ జయంతికి ప్రభుత్వం సెలవు ప్రకటించాలి

ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 10రాష్ట్రవ్యాప్తంగా బంజారా ప్రజలు ఎంతో ఘనంగా జరుపుకునే సేవాలాల్ జయంతికి ప్రభుత్వం సెలవు ప్రకటించాలి. దానితోపాటు జయంతి ఉత్సవాలకు 10 కోట్ల నిధులను మంజూరు చేయాలని గిరిజన విద్యార్థి సంఘం నాయకులు జాదవ్ సోమేష్ అన్నారు. సోమవారం ఉట్నూర్ మండలంలోని యువకులతో కలిసి ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఉత్సవాలకు ప్రత్యేక నిధులను విడుదల చేసి ఈ నెల 15న అధికరంగా సెలవు ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి.10)
జనసముద్రం న్యూస్

బొమ్మలరామారం మండలం చీకటిమామిడి గ్రామంలో ద్విచక్ర వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందడం జరిగింది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామానికి చెందిన పూసల మల్లేశంచీకటిమామిడినుంచినడుచుకుంటూవాసాలమర్రికి వస్తుండగా ఓ వాహనం ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాలని తెలిపారు.

ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు

# పెద్ద పెల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ జన్మదిన వేడుకలు



జనసముద్రం న్యూస్ జైపూర్ ఫిబ్రవరి 10:

పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ జన్మదిన వేడుకలు చెన్నూర్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మహమ్మద్ ఇలియాజుద్దీన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ ఇలియాజుద్దీన్ మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ ప్రజాసేవలో ఇంకా ముందుకు వెళ్లాలని వారు భవిష్యత్తులో అత్యున్నత స్థానానికి వెళ్లాలని ఆకాంక్షించారు, మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో చెన్నూర్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్లు, జనరల్ సెక్రెటరీలు, చెన్నూరు నియోజకవర్గం సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, సోషల్ మీడియా మండల ప్రెసిడెంట్లు వైస్ ప్రెసిడెంట్ జనరల్ సెక్రటరీలు పాల్గొన్నారు

# గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్
# గురుకుల ప్రిన్సిపాల్ కు షోకాజ్ నోటీసులు



యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి.10)
జనసముద్రం న్యూస్

రామన్నపేట మండలం జనంపల్లి గురుకుల పాఠశాలను కలెక్టర్ హనుమంతరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆయన స్వయంగా పైనున్న మంచినీటి ట్యాంకు పరిశీలించారు.అలాగే పాఠశాలలో వసతులపై ఆగ్రహం వ్యక్తం చేసి,ప్రిన్సిపల్ రాజాకు షోకాజు నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు.విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

అశ్రద్ధ వహిస్తే చర్యలు తప్పవని పాఠశాల సిబ్బందిని హెచ్చరించారు.

# కాంగ్రెస్ నాయకులను కలిసిన
# కీసరగుట్ట ఆలయ ధర్మకర్త సగ్గు అనిత హిమకర్





మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఫిబ్రవరి.10)
జనసముద్రం న్యూస్ ఘట్కేసర్:

మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్,మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుదీర్ రెడ్డిలను,ఘట్కేసర్ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్,ఘట్కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు మామిండ్ల ముత్యాల్ యాదవ్ ఆధ్వర్యంలో కలిసిన నూతనంగా ఎన్నికైన కీసర గుట్ట ఆలయ ధర్మకర్త సగ్గు అనిత హిమకర్.

ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ,ఉపాధ్యక్షుడు నాగరాజు, డీసీసీ కార్యదర్శి ఆంజనేయులు,ఘట్కేసర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొక్క సంజీవ రెడ్డి,నాయకులు కడుపోల రాజు,ఘట్కేసర్ మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పైళ్ల లత,పోచారం మున్సిపల్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్ర మాధవి,నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

# యువ రచయిత కొమ్ము రవికి ఘనంగా సత్కారం



బోనకల్, మధిర నియోజకవర్గం,
ఖమ్మం జిల్లా జనసముద్రం న్యూస్, ఫిబ్రవరి 10:

మండలం ముష్టికుంట గ్రామానికి చెందిన యువ రచయిత కొమ్ము రవి కవిత 'స్వార్థపు బుద్ధి' జాతీయస్థాయి పోటీలో పురస్కారం గెలుచుకుంది. తెలంగాణ రాష్ట్రంలోని సాహితీ సంస్థ అక్షరాల తోవ వారు బుద్ధి అనే అంశంపై జాతీయ కవితల పోటీలు నిర్వహించారు. ఇందులో కొమ్ము రవి కవిత గెలుపు పురస్కారానికి ఎంపికైంది. ఖమ్మం జడ్పీ హాల్లో ఆదివారం జరిగిన కార్యక్రమంలో కవి కొమ్ము రవికి ఈ పురస్కారం అందజేశారు. రవిని అక్షరాల తోవ నిర్వాహకులు నామా పురుషోత్తం దాసరోజు శ్రీనివాస్, రాచమళ్ళ ఉపేందర్ ఘనంగా సత్కరించారు.

# సర్వ శిక్ష ఉద్యోగుల సమ్మె కాలం వేత్తనాలను వెంటనే చెల్లించాలి





ఖానాపూర్ నియోజకవర్గం
జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 10.

సర్వ శిక్ష ఉద్యోగుల పే స్కేల్ కై చేసిన సమ్మె ఆ సమ్మె కాలం వేత్తనం ఇప్పటివరకు రావడంలేదని సర్వ శిక్ష ఉద్యోగులు వారి యొక్క ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు జాదవ్ పాండురంగ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ దినేష్ కుమార్ సోమవారం పత్రిక ప్రకటనలో తెలిపారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలం వేత్తనం వెంటనే ఇవ్వాలని దానితోపాటు ఆశ్రమ గిరిజన పాఠశాలలో క్రాబ్ టీచర్ డ్రాయింగ్ టీచర్ ల్యాబ్ టీచర్లను వెంటనే భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు.

# సీతారామచంద్రస్వామి విగ్రహ ప్రతిష్ట మ హోత్సవములు







జనసముద్రం న్యూస్ జైపూర్ ఫిబ్రవరి 10:

జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లో నూతనంగా నిర్మించుకున్న రామాలయంలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది, శ్రీ రామచంద్రస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సింగరేణి డైరెక్టర్ (ఈ & ఎం) ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్ డి సత్యనారాయణ రావు-హరిణి దంపతులు ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు నిర్వహించారు,

శ్రీ సీతారామచంద్రస్వామి నూతన ఆలయ, స్థిర విగ్రహ సుదర్శన, గోదాదేవి, రామానుజ , చల విగ్రహ, ధ్వజస్తంభ, ప్రతిష్ట మహోత్సవంలో గత నాలుగు రోజులుగా జరుగుతున్నాయి, విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు ప్రధాన అర్చకులు శ్రీమాన్ శ్రీ గోవర్ధనగిరి జగన్నాథ ఆచార్యులు, గోదావరిఖని వారి శిష్య బృందం వేద పండితులైన శ్రీ వెంకటరమణచార్యులు, సేనాపతి శేషాచార్యులు, కందూరి వెంకటాచార్యులు, సముద్రాల అనంత చార్యులు, భరత చార్యులు, అచలాపూర్ వేద పాఠశాల నుండి విచ్చేసి దైవ కార్యక్రమాలన్నీ నిర్విఘ్నంగా పూర్తి చేయడం జరిగిందని, ఈనెల 7వ తేదీన సాయంత్రం అంకురార్పణ పూజలతో ప్రారంభమై, ఎనిమిదో తేదీన వాస్తు పురుష పూజ, మూలవిరాటుల ఉత్సవ విగ్రహాల పుణ్యాహవాచనం, క్షీరాదివాసం, ధాన్య ఫల పుష్ప, షయ్యదివాసం హెూమ కార్యక్రమాలు, పదవ తారీకు సోమవారం రోజునఉదయం4-25 నిమిషాలకు మూలవిరాటుల ప్రతిష్టాపన, గోపురానా సుదర్శన చక్రస్థాపన, ధ్వజస్తంభం స్థాపన, ప్రాణ ప్రతిష్ట, బలి నివేదన, అభిషేకం, అలంకరణ, మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు,

ముఖ్యఅతిథిగా హాజరైన సింగరేణి డైరెక్టర్ డి సత్యనారాయణ రావు మాట్లాడుతూ ఈ ఆలయ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు అని ఆలయ కమిటీ సభ్యులు ఒక సంవత్సర కాలంలో ఆలయాన్ని నిర్మిస్తామని చెప్పి అనుకున్న విధంగా సంవత్సరంలోపే నిర్మించడం అనేది చాలా గొప్ప విశేషం అని ప్లాంటు రక్షణార్థం అందరూ ఉద్యోగుల సంరక్షణార్థం నూతన సీతారామచంద్రస్వామి ఆలయం ఇక్కడ నిర్మించుకోవడం మన పూర్వజన్మ సుకృతమని ప్రాణప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఉద్యోగులకు కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేశారు, శ్రీ సీతారామచంద్రస్వామి ప్రతిష్ట మహోత్సవములకు రావాల్సి ఉన్న కొన్ని అనివార్య కారణాలవల్ల రాలేకపోతున్నానని సింగరేణి సి & ఎండి బలరాం (ఐఆర్ఎస్) ఉద్యోగులందరికీ, భక్తులు,కార్మికులందరికీశభాకాంక్షలుతెలుపుతున్నట్టు తెలిపారు ఈ కార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్ డి సత్యనారాయణ రావు-హరిణి దంపతులు జిఎం (ఓసిపిఎస్) డివిఎస్ఎన్ రాజు దంపతులు, రిటైర్డ్ జిఎం (పవర్ ప్లాంట్) సుధాకర్ రెడ్డి దంపతులు, రిటైర్డ్ జిఎం (ఫైనాన్స్) నరసింహారెడ్డి దంపతులు, పవర్ ప్లాంట్ ఇంచార్జ్ ఈడి కే శ్రీనివాసులు-సుమీద దంపతులు, చీఫ్ ఆఫ్ (ఓ & ఏం) జె ఎన్ సింగ్-సంగీత దంపతులు, ఆలయ కమిటీ అధ్యక్షులు ఏజీఎం (ఫైనాన్స్) సుధాకర్ దంపతులు, ఆలయ కమిటీ సెక్రటరీ సీఎంఓఏఐ ప్రెసిడెంట్ సముద్రాల శ్రీనివాస్ దంపతులు, ఏజీఎం (సివిల్) కె ఎస్ ఎన్ ప్రసాద్ దంపతులు, గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ ఫిట్ సెక్రెటరీ సత్యనారాయణ దంపతులు, డీజీఎం (పర్సనల్) అజ్మీర తుకారాం దంపతులు, సీనియర్ పర్సనల్ఆఫీసర్ ఠాకూర్ మోహన్ సింగ్ పాల్గొన్నారు

# సద్గురు సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి మహోత్సవ పోస్టర్ను
# ఆవిష్కరించిన ఎమ్మెల్యే డా" భూక్య మురళి నాయక్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 10

మహబూబాద్ జిల్లా కేంద్రంలోని అనంతాద్రి గుట్ట సేవాగడ్ వేదికగా ఫిబ్రవరి 15 వ తేదీ న సత్ గురు సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి ఉత్సవాలను ఈ నెల15వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని తలపెట్టిన సత్ గురు సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను ఎమ్మెల్యే మురళి నాయక్ ఆధ్వర్యంలో సేవాలాల్ జయంతి ఉత్సవ కమిటీ ఘనంగా నిర్వహిస్తున్నారు. దీనికి సంబంధించిన సేవలల్ మహారాజ్ జయంతికి సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించి వారికి సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా సేవలల్ మహారాజ్ ర్యాలీ, సభకు సంబంధించిన పోస్టర్ ను విష్కరించిన ఎమ్మెల్యే డా "మురళి నాయక్ ఈ సందర్భంగా మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని మా గిరిజన సోదరులు ఎంతో ఇష్టంగా కొలుస్తారు కావున సేవలాల్ మహారాజ్ 286 జయంతి జరుపుకోవడం చాలా సంతోషంగా ఉంది మా ప్రభుత్వం అధికారికంగా జయంతి ఉత్సవాల నిర్వహించడం మా గిరిజనులకు ఎంతో సంతోషంగా ఉంది.ఇలాంటి సేవాలాల్ జయంతి ఉత్సవాలు కాకుండా మరెన్నో కార్యక్రమాలు ప్రజా ప్రభుత్వం చేపడుతుందని గిరిజనులకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఈ యొక్క వేడుకలు ఘనంగా నిర్వహించాలని ఈ సభకు భారీగా గిరిజన సోదరులు సోదరీమణులు తరలిరావాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట.. జిల్లా కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు అజ్మీర సురేష్ నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు అంగోత్ చందులాల్ సేవాలాల్ సేన వెంకన్న నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు భీమా నాయక్, భాస్కర్ నాయక్, బోడ రమేష్ నాయక్, నందులాల్ నాయక్, రవి నాయక్, హరిలాల్, మాజీ వార్డు కౌన్సిలర్ హరిసింగ్ నాయక్, గణేష్, బిచ్చు నాయక్ గిరిజన నాయకులు సేవాలాల్ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు జిల్లా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

# తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ ఐ ఎన్ టి యు సి
# -327 యూనియన్ జిల్లా కమిటీ ఎన్నిక







జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:

ఐ ఎన్ టి యు సి-327 యూనియన్ సర్వసభ సమావేశం, భువనగిరి జిల్లా కేంద్రం, స్థానిక దీప్తి కన్వెన్షన్ లో, నిర్వహించడం జరిగింది. జిల్లా మరియు, డివిజన్ కమిటీ నీ ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి యూనియన్ రాష్ట్ర సెక్రటరీ జనరల్, ఇనుగాల శ్రీధర్ మాట్లాడుతూ, ఆర్టిజన్ కార్మికుల సమస్యలు, ప్రభుత్వం యాజమాన్యం చొరవ వారికి తగిన న్యాయం చేయాలని వారు కోరారు. APSEB రూల్స్ తో పాటు గ్రేడ్ల వారీగా వెంటనే పదోన్నతులు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. 2011జూనియర్ లైన్మెన్ లా ఏరియర్స్ పై చర్చించి, తగిన నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశంలో డిస్కౌంట్ కంపెనీ అధ్యక్షులు.. సురేష్ కుమార్, అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్, తులసీదాస్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బండారు శీను,... ఎన్నికైన కార్యవర్గం జిల్లా అధ్యక్షులుగా.. సుంకు సతీష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి, కుసంగి శ్రీనివాసులు, కోశాధికారి.. ఇంజ మహేష్ , వర్కింగ్ ప్రెసిడెంట్, బింగి నాగేష్ ఎర్ర బాలరాజు... డివిజన్కార్యవర్గంఅధ్యక్షులుగా..గ్యార నర్సింగరావు, ప్రధాన కార్యదర్శి రాపోలు రామచంద్రారెడ్డి, కోశాధికారి సాగిని రమేష్ , వర్కింగ్ ప్రెసిడెంట్ కోల మహేష్, చీఫ్ వైస్ ప్రెసిడెంట్, కలకొండ నరసింహులు, వైస్ ప్రెసిడెంట్ ఎస్ మహేష్, రాములు, రవీందర్ రెడ్డి, హరి సింగ్, పాండు, మోత్కూరి ఐలయ్య, సెక్షన్ లీడర్స్ యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# యాదవుల కాలనీలో మంచినీటి సమస్యను పరిష్కరించండి"

**- మున్సిపల్ కమిషనర్, ఇంజనీర్ వెంటనే చర్యలు చేపట్టాలి**

**- బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్ డిమాండ్.**



జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి –

భువనగిరి మున్సిపల్ 8వ వార్డు లందగుట్ట యాదవుల కాలనీలో నీటి సమస్యపై బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్, డివిజనల్ ఇంజనీర్ అధికారులను కలిసి సమస్యను వివరించడం జరిగింది.

ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలు పాలించిన టిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం వల్ల జిల్లా కేంద్రంలో ఉండి కూడా మంచి నీటిని మున్సిపల్ వారు సప్లై ఇవ్వకపోవడంవల్ల త్రాగునీటికి నోచుకోని ప్రజలు ఈ ఆధునిక సమాజంలో ఉండడం పాలకులు సిగ్గుపడాలి .గత పది సంవత్సరాల కాలంలో ఇక్కడి ప్రజలు బోరు నీళ్లు, ట్యాంకర్లు మరియు బావుల కాడ నీళ్లతో జీవనం కొనసాగిస్తూన్నారని, మున్సిపల్ పాలకులు అధికారుల నిర్లక్ష్యం వల్ల సరైన ప్రణాళిక లేకపోవడం విచారకరమన్నారు.

వేసవి కాలం ప్రారంభమవడం వల్ల ఉన్న ఒక్క బోరు కూడా నీటి ప్రవాహం తగ్గి అక్కడ నివాసమున్న జనాభా కు సరిపోకపోవడం వల్ల గతంలో మా పాలకవర్గంలో కృష్ణ మంచినీటి పైపులను వేసినప్పటికి గత పది సంవత్సరాల పాలకవర్గంలో పైప్ లైన్ ను అక్కడకు కనెక్షన్ ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా అధికారులు ఊరు చివర్లో ఉన్న కాలనీలకు గతంలో చేసిన మంచినీటి పైపు లైన్లకు అవకాశం ఉన్న ప్రతీచోట కనెక్షన్స్ కలిపి మంచినీటి పునరుద్ధరనకు తక్షణ చర్యలు చేపట్టాలని,ఎన్నికలకోడ్ముగిసేవరకు తాత్కాలికంగా ట్యాంకర్ల ద్వారా అలాగే కోడ్ ముగిసినాక సమస్య మొత్తానికి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని మున్సిపల్కమిషనర్మరియుఇంజనీర్ అధికారులను డిమాండ్ చేయడం జరిగింది.

ఈ నిరసన కార్యక్రమంలో కడారి పర్వతాలు,కడారి వీరేశం,మోహన్ రెడ్డి,కడారి యాదమ్మ,కడారి విజయకడారిరూపమ్మ,కడారిలక్ష్మి,కడారిపద్మ, శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ కార్యలయం లో మీడియా సమావేశం లో బూడిద బిక్షమయ్య గౌడ్ మాజీ ఎమ్మెల్యే

జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి
బీసీ కులగణనపై కాంగ్రెస్ ప్రభుత్వం కాకి లెక్కలు చెప్పింది
స్థానిక ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్ల పెంచడం కోసం అసెంబ్లీలో బిల్లు పెట్టాలి
అసెంబ్లీలో లఘు చర్చతో లాభం లేదు
బీసీలంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకు అంత చిన్న చూపు ?
"మేమెంతుంటే. మాకంత వాటా" అంటూ రాహుల్ గాంధీ నినాదం ఇచ్చారు.
ఆ ప్రకారం 46.3 శాతం బీసీలు, 10 శాతం బీసీ ముస్లింలు.. మొత్తం కలిపి 56 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలి
రాజ్యాంగం పట్టుకొని దేశమంతా తిరిగే రాహుల్ గాంధీ.. బీసీల విషయంలో ఎందుకు వెనక్కితగ్గుతున్నారు.
2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణలో 83 లక్షల ఇళ్లు... 3.5 కోట్ల జనాభా ఉన్నట్లు తేలింది 2014 లో కేసీఆర్ నిర్వహించిన సమగ్ర సర్వే లో 1.03 కోట్ల ఇళ్లు, 3 కోట్ల 68 లక్షల జనాభా అని తేలింది అప్పుడు నాలుగేళ్ల వ్యవధిలో చేసిన సర్వేలోనే 20 లక్షల ఇళ్ళు పెరిగాయి



2014-2024 వరకు పదేళ్ళలో ఎన్ని ఇళ్ళు ఎంత జనాభా ఉండలి? ఎన్ని కుటుంబాలు పెరగాలి ?
కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల చేసిన సమగ్ర కుల గణనతో కోటి 15 లక్షల ఇళ్లు ఉన్నాయని చేబుతుంది.
జనాభా మూడు కోట్ల 70 లక్షలు అని చెప్తుంది.
2011 నుంచి 14 వరకు 20 లక్షల ఇల్లు పెరిగితే... 2014 నుంచి పదేళ్లలో సుమారు 60 లక్షల కుటుంబాలు పెరగాలి.
ఏ లెక్కన చూసినా తెలంగాణలో 50 నుంచి 52 శాతం బీసీలు ఉన్నట్లు తెలుస్తుంది.
కానీ కాంగ్రెస్ ప్రభుత్వం 46.2శాతం ఉన్నట్లు తేల్చడం బాధాకరం
ఇది కరెక్టా అని సీఎం రేవంత్ రెడ్డి గుండెమీద చేసుకుని చెప్పాలి.
ఈ కాకి లెక్కలతో అయినా బీసీల రిజర్వేషన్ల పెంచడం కోసం అసెంబ్లీలో బిల్లు పెట్టాలి తక్షణమే రిజర్వేషన్లను పెంచిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి.
కాంగ్రెస్ పార్టీ ఇదే తరహా మోసాన్ని బీహార్, కర్నాటకలో చేసింది.. తెలంగాణలో కూడా మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారు.
సకల జనుల సర్వేకు, ఇప్పటి ఈ సర్వేకు 21 లక్షల బీసీ జనాభా తేడా కనిపిస్తున్నది.
సకల జనుల సర్వేలో ఓసీల జనాభా చాలా తక్కవ తేలింది... ఈ సర్వేలో చాలా ఎక్కువ కనిపిస్తోంది.
దీని వెనుక మతలబు ఏమిటో ప్రభుత్వం చెప్పాలి.
కేవలం ఓసీల జనాభా పెరిగి బీసీ, ఎస్సీ, ఎస్టీల జనాభా తగ్గుతుందా ?
సకల జనుల సర్వే ద్వారా కేసీఆర్ మొదటి అడుగు వేశారు
సకల జనుల సర్వే డేటా ఆధారంగా కేసీఆర్ అనేక పథకాలు, కార్యక్రమాలు నిర్వహించారు.

# ఎలక్ట్రికల్ లక్కీ మోటార్స్ షోరూం ఓపెనింగ్ చేసిన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 10
మహేబూబబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలో ఎలక్ట్రికల్ లక్కీ మోటార్స్ షోరూం ఓపెనింగ్ కార్యక్రమం ఇల్లందు శాసనసభ్యులు కోరంకనకయ్యచేతుల మీదుగా ప్రారంభించబడినది.
బయ్యారం మండల కేంద్రంలో బత్తిని రామమూర్తి గౌడ్ ఎలక్ట్రికల్ లక్కీ మోటార్ షోరూమ్ ఏర్పాటు చేయగా ఇల్లందు శాసనసభ సభ్యులు కోరం కనకయ్య ప్రారంభించడం జరిగింది
ఈ యొక్క కార్యక్రమానికి కొత్తగూడెం జిల్లా



నాయకులు కోరం సురేందర్ మరియు బయ్యారం సిఐ భూక్య రవి బయ్యారం ఎస్సై తిరుపతి మరియు బయ్యారం మండల పెద్దలు ప్రజలు అభిమానులు శ్రేయోభిలాషులు ఈ యొక్క ప్రారంభ కార్యక్రమంలో పాల్గొని ఎలక్ట్రికల్ లక్కీ మోటార్స్ షోరూం ను విజయవంతంగా ప్రారంభించి ఈరోజు మొదటి రోజే ప్రారంభ దశలో నాలుగు బైకులను కూడా సేల్ చేయడం జరిగింది.
మొదటి రోజులోనే కొనుగోలు చేసినటువంటి మిత్రులందరికీ కూడా పేరుపేరునా ధన్యవాదాలు కృతజ్ఞతలు లక్కీ మోటార్స్యాజమాన్యంవారితరపున తెలియజేయడం జరిగింది

# మాజీ కౌన్సిలర్ వడిచర్ల లక్ష్మీ, కృష్ణ యాదవ్ లకు సన్మానం

జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:
విజయవంతంగా పదవీ కాలాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా శుభాకాంక్షలులి ఇటీవల భువనగిరి పట్టణ 19వ వార్డు కౌన్సిలర్ గా ఐదు సంవత్సరాల పదవీ కాలాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా కౌన్సిలర్ వడిచర్ల లక్ష్మి కృష్ణ యాదవ్ దంపతులకు ఈరోజు వడిచర్ల కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో స్థానిక ఆజాద్ రోడ్ లోని వారి నివాసం వద్ద ఘనంగా సన్మానం చేయడం జరిగింది సందర్భంగా 19వ వార్డు అభివృద్ధికి అందరి సహకారంతో కృషి చేసినందుకు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది సన్మాన గ్రహీత వడిచెర్ల లక్ష్మీ కృష్ణ యాదవ్ గారు మాట్లాడుతూ కౌన్సిలర్ గా మరియు పదవీ కాలాన్ని విజయవంతంగా పూర్తి చేసుకోవడానికి సహకరించిన వార్డు ప్రజలకు పెద్దలకుసన్నిహితులకుబంధువులకుశ్రేయోభిలాషుల



కు ప్రతి ఒక్కరికి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని మీ ఆదరాభిమానాలు ప్రేమానురాగాలు ఎప్పటికీ ఇలానే ఉండాలని భవిష్యత్తులో కూడా ప్రజాసేవ చేయడానికి సిద్ధంగా ఉంటామని అన్నారు ఈ కార్యక్రమంలో వడిచర్ల కుటుంబ సభ్యులందరూ పాల్గొన్నారు.


# కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి హాజరైన ఆత్రం సుగుణ

ఖానాపూర్ నియోజక వర్గం
జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 10
ఉట్నూర్:ఉమ్మడికరీంనగర్- మెదక్- నిజామాబాద్- ఆదిలాబాద్ జిల్లాల శాసనమండలి పట్టభద్రుల స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి సోమవారం నామినేషన్ దాఖలు చేశారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క పాల్గొన్నారు. అభ్యర్థి నరేందర్ రెడ్డికి పుష్పగుచ్చం ఇచ్చి అభినందనలు తెలిపారు. అంతక ముందు సుగుణక్కను నరేందర్ రెడ్డి శాలువాతో సన్మానించి తన విజయంలో భాగస్వాములు కావాలని కోరారు.నామినేషన్ కార్యక్రమం అనంతరం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క నేతృత్వంలో జరిగిన సమావేశంలో పాల్గొన్నారు.
సమావేశం అనంతరం సుగుణక్క మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన



తర్వాత అనేక సంక్షేమ కార్యక్రమాలను యుద్ధ ప్రాతిపదికన చేపడుతోందని, ప్రధానంగా డీఎస్సీ ద్వారా 11 వేల ఉద్యోగాల భర్తీ, ఉద్యోగ నోటిఫికేషన్లు, టీచర్లకు ప్రమోషన్లు, టీచర్ల బదిలీలు చేపట్టటం జరిగిందని అన్నారు.
విద్యార్థులు నిరుద్యోగులు, ఉద్యోగులు ఇలా అన్ని వర్గాల హామీలు నెరవేర్చడంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక అద్భుతమైన విద్యా వ్యవస్థను ఏర్పాటు చేయటానికి ప్రత్యేక కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.
నిరుద్యోగ, ఉద్యోగ, పట్టభద్రుల సమస్యలపై పోరాడే వ్యక్తి నరేందర్ రెడ్డి కి పట్టభద్రులు అందరూ మొదటి ప్రాధాన్యతఓటు వేసి శాసనమండలికి పంపించాలని విజ్ఞప్తి చేశారు.
ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు, రాష్ట్ర నాయకులు,కరీంనగర్ గ్రంధాలయ చైర్మన్ సత్తు మల్లేష్,ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు,మాజీమంత్రి వేణుగోపాల చారి, ఆదిలాబాద్, బోథ్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ లు కంది శ్రీనివాస్ రెడ్డి,ఆడే గజేందర్,మాజీ ఎంపీ సోయం బాపూరావు తదితరులు పాల్గొన్నారు.

# మండలాలల్లో ఓటరు జాబితా విడుదలకు కసరత్తు



యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి. 10)జనసముద్రం న్యూస్
యాదాద్రి భువనగిరి జిల్లాలోని 17 మండలాల వారిగా ముసాయిదా జాబితాను అధికారులు విడుదల చేశారు.ఎంపీటీసీ,జెడ్పిటిసి ఎన్నికలలో భాగంగా మంగళవారం రోజున గ్రామాల వారిగా పూర్తిస్థాయిలో ముసాయిదా జాబితాను విడుదల చేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు.ఏమైనా అభ్యంతరాలు ఉంటే 12 నుంచి 15వ తేదీ వరకు తెలియజేయాలని సూచించారు.ముసాయిదా ఓటరు జాబితా విడుదలలో అధికారులు పూర్తిగా నిమగ్నమయ్యారు.

# జెర్రిపోతుల వెంకన్నగౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు



మహబూబబాద్ జిల్లా ప్రతినిధి
జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 10
మహబూబబాద్ ఎమ్మెల్సీ క్యాంప్ కార్యాలయంలోగౌడ సంఘంజిల్లా అధ్యక్షులు, సర్దార్ సర్వాయిపాపన్నగౌడ్ విగ్రహప్రతిష్టాపన కమిటీ అధ్యక్షులు జెర్రిపోతుల వెంకన్నగౌడ్ జన్మదిన శుభాకాంక్షలు..
మీరు నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ..
.మహబూబాబాద్ లోని ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు క్యాంపు కార్యాలయంలో ఘనంగా జరిగిన జెర్రిపోతుల వెంకన్నగౌడ్ పుట్టినరోజు వేడుకలు..జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆశీస్సులు అందజేసిన ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు.., బిఆర్ఎస్ నాయకులు..

# నీటి కుంట పరిశీలన





జనసముద్రం న్యూస్ జైపూర్ ఫిబ్రవరి 10:
జైపూర్ అటవీ ప్రాంతంలో మిషన్ భగీరథ వాలు దగ్గర నీరు వృధాగా పోతుండడంతో జైపూర్ ఫారెస్ట్ అధికారులు ఒక మంచి ఆలోచనతో మూగజీవాలు దాహార్తి తీర్చడానికి ఏర్పాటుచేసిన నీటి కుంటను సోమవారం రోజున ఫారెస్ట్ అధికారులు ఎలు సింగ్ మేరు , ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్, పి సి ఎఫ్ వైల్డ్ లైఫ్ &(పి & వి) ,శాంతారామ్ ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ సి ఎఫ్ ఫీల్డ్ డైరెక్టర్ కవ్వాల్ టైగర్ రిజర్వ్, శివ ఆశిష్ సింగ్ ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ డిస్ట్రిక్ట్ ఫారెస్ట్ ఆఫీసర్ మంచిర్యాల, కే సర్వేశ్వర్ ఫారెస్ట్ డివిజన్ ఆఫీసర్ మంచిర్యాల్ సోమవారం రోజున నీటి కుంట ను పరిశీలించారు, ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ (పి సి ఎఫ్ వైల్డ్ లైఫ్) &(పి & వి) ఏలు సింగ్ మేరు మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలో అటవీ ప్రాంతాలలో ఎక్కడైనా వృధాగా నీరు పోవుచున్నదో అలాంటి వాటిని గుర్తించి నీటి కుంటలు నిర్మించాలని, గడ్డి క్షేత్రాలను పెంపొందించాలని, అటవీ ప్రాంతంలో పండ్ల మొక్కలను పెంచాలన్నారు నీటి కుంట ను నిర్మించిన ఫారెస్ట్ అధికారులను సిబ్బందిని అభినందించారు

# శ్రీ సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలకు కాంగ్రెస్ నాయకులను ఆహ్వానించిన సేవాలాల్ కమిటీ సభ్యులు

యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి. 10)
జనసముద్రం న్యూస్ బీబీనగర్:-శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్ లను ఆహ్వానించిన శ్రీ సంత్ సేవాలాల్ కమిటీ సభ్యులు ధరవత్ చంద్రబాను నాయక్,రాజేందర్ నాయక్,గోపి నాయక్,బానోత్ కవి నాయక్,ధరావత్ బిక్కు నాయక్,శ్రీకాంత్ నాయక్ తదితరులు ఉన్నారు.



# బీజేవైఎం మండల అధ్యక్షులు మూడు ప్రవీణ్ నిరుపేద కుటుంబానికి మూడు వేల ఆర్థిక సహాయం



జనసముద్రం న్యూస్,జన్నారం మండలం ఫిబ్రవరి 10 :
మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని పోనకల్ గ్రామపంచాయతీ పరిధిలోని సుందరయ్య నగర్ కాలనీకి చెందిన నిరుపేద కుటుంబం అయినటువంటి బాధావత్ కుశాల్ అనే వ్యక్తికి తన మంచి మనసుతో నేడు 3000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు అదేవిధంగా బీజేవైఎం మండల అధ్యక్షుడు మూడు ప్రవీణ్ మాట్లాడుతూ మండలంలోని ఉన్న మనసున్న ప్రతివారు ఈ యొక్క నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం చేయవలసిందిగా కోరుకుంటున్నానని తన అభిప్రాయం విలేకరుల సమావేశంలో చెప్పారు

# "ముల బంధం కుంటలోని, పూ డిక తీయాలని ఎమ్మెల్యే కి వినతిపత్రం

మహబూబబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 10
మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కాచనపల్లి గ్రామపంచాయతీ నందు ఇల్లందు నియోజకవర్గ శాసన సభ్యులు కోరం కనకయ్య పర్యటన లో భాగంగా మూల పోచారం రామన్నపేట కాచినపల్లి గ్రామాల మధ్యలో ఉన్న "ముల బంధం కుంటలోని, పూ డిక తీయాలని ఎమ్మెల్యే కి వినతిపత్రం అందజేసి, శాలువతో సత్కరించి వారికి తెలియజేసిన గ్రామస్తులు ప్రతి సంవత్సరం ఈలగే కుంటలో నీళ్ళు ఇనికీపోతున్నాయి అని చెప్పిన రైతులు?అందుకువారుసానుకూలంగాస్పందించి,ఇరిగేష న్ డి ఈ ని మరియు ఏ ఈ లని పంపిస్తానని చెప్పారు. దానికి గ్రామస్తులు కృతజ్ఞతలు వారికి తెలియజేశారు
ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ



నాయకులు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్శిక రాజు, ధారావత్ శీను వాసం యాకోబు, వాసం సత్యనారాయణ చింత బాబు చంద్రశేఖర్ గ్రామ మహిళలురైతులు గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎంపీ జన్మదిన వేడుకలు

జనసముద్రం న్యూస్ భీమారం ఫిబ్రవరి 10:
పెద్ద పెల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ జన్మదిన వేడుకలు భీమారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పోడేటి రవి మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ కృష్ణ యువపార్లమెంట్సభ్యులుగా ఉత్సాహవంతంగా ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్నట్టు రాబోయే రోజులలో వారు ఉన్నతమైన పదవులు చేపట్టాలని కోరుకుంటున్నట్టు తెలిపారు,
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మోహన్ రెడ్డి, వేల్పుల శ్రీనివాస్, గుండు తిరుపతి, ఉష్క మల్ల శ్రీనివాస్, దుర్గం మల్లేష్, సృజన్, దాసరి సంపత్, మహమ్మద్ ఫక్రుద్దీన్, దాసరి ప్రకాష్, అనపర్తి రమేష్, బోయిన శ్రీనివాస్, మామిడి మహేష్ పాల్గొన్నారు



# జన్నారం ప్రజలు ఆదరిస్తే జన్నారం మండల జెడ్పిటిసిగా పోటీ చేస్తానన్న బాణావత్ రాములు రాములు నాయక్

జనసముద్రం న్యూస్ జన్నారం మండలం
ఫిబ్రవరి 10 సోమవారం మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలో జెడ్పిటిసిగా ఎస్టి రిజర్వేషన్ వస్తే జన్నారం మండల ప్రజలందరికీ మరియు గ్రామీణ ప్రాంతాల ప్రజలందరికీ జెడ్పిటిసిగా నన్ను ఆదరిస్తే మండలాన్ని అభివృద్ధి పథంలో తీర్చిదిద్దుతానానీ చింతగూడ గ్రామానికి చెందిన బాణావత్ రాములు నాయక్ ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు